

చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది: అనిత


Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక



విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749

7013007309



ప్రచురణ : కర్నూలు, అనంతపురం | సంపుటి : 03 | సంచిక : 254, | పేజిలు : 08, | వెల రూ. 4 రూ/ | ఆదివారం 12- 04 - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## ఢిల్లీ రాజకీయాల్లోకి నితీశ్ కుమార్.. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం




మార్చి 16న రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన నితీశ్,

1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నితీశ్..

తాజా పరిణామంతో బీహార్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలు

## పశ్చిమబెంగాల్‌లో బీజేపీ మేనిఫెస్టో విడుదల



కోల్‌కాతా: పశ్చిమబెంగాల్‌లో మహిళలు, యువత లక్ష్యంగా బీజేపీ తన మేనిఫెస్టో విడుదల చేసింది. పలు వర్గాలను ఆకట్టుకునేలా బీజేపీ హామీలు ఇచ్చింది. ఇంటికి పెద్దగా ఉన్న మహిళకు నెలకు రూ.3 వేలు ఆర్థిక ప్రోత్సాహకం ప్రకటించింది. ప్రభుత్వ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. మేనిఫెస్టోను విడుదల చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు.

## టీజీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్... పెరిగిన కరవు భత్యం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల కరవు భత్యం (డీఏ) 2.1 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారికంగా ప్రకటించారు. తాజా పెంపుతో ఆర్టీసీ ఉద్యోగుల డీఏ 50.7 శాతం నుంచి 52.8 శాతానికి చేరింది. ఈ నిర్ణయంతో సుమారు

## బీఆర్ఎస్ ఆరోపణలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన పొంగులేటి..

# తాటాకు చప్పుళ్లకు బెదిరేది లేదని వ్యాఖ్య

★ భవిష్యత్తులో కూడా ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు

★ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

★ సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా ఐదు వందల రూపాయల బోనస్




హైదరాబాద్: తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. రాజకీయ విమర్శల విషయంలో మంత్రి పొంగులేటి మరింత ఘాటుగా స్పందిస్తూ, తమకు అంటిన బురదను అధికార పార్టీ నేతలకు అంటించాలని కొంతమంది ప్రయత్నిస్తున్నారని

## మహిళా రిజర్వేషన్లపై బీజేపీ 'మాస్టర్ ప్లాన్'.. పార్లమెంటు బిల్లుకు ముందే దేశవ్యాప్త ప్రచారం!

ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మహిళ బిల్లు చర్చకు రానుంది

ఢిల్లీ, : ఢిల్లీ వేదికగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. దశాబ్దాలుగా నలుగుతున్న మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దీనిని ఒక చారిత్రాత్మక విజయంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ భారీ కార్యాచరణను సిద్ధం చేసింది. భారత రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. 2029 ఎన్నికల నుంచే చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు




## గుంపు మేస్త్రీ అంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా కల్వకుంట్ల కవిత ఘాటు విమర్శలు



▶▶ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం

▶▶ సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు

▶▶ మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం

▶▶ ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చ

▶▶ జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం

# సీడబ్ల్యూసీలో పార్లమెంటు వ్యూహాలపై అగ్ర నేతల చర్చ




ఢిల్లీ,: దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఈ సమావేశంలో సమాలోచనలు చేసింది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్‌ఖుర్షీద్,అంబికాసోనీ,సచిన్ పైలట్, భూపేశ్, బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు.

## బట్టల దుకాణాల్లో రహస్య కెమెరాలకు చెక్.. రంగంలోకి షీ నేత్ర టీమ్స్..

హైదరాబాద్‌లో మహిళల భద్రతే లక్ష్యంగా షీ నేత్ర టీమ్స్‌ను ఆయన ప్రారంభం

భాగ్యనగరంలో 7 జోన్లకు 7 ప్రత్యేక షీ నేత్ర టీమ్స్‌ను ఏర్పాటు

గరవ్యాప్తంగా హోటళ్లు, మాల్స్, హాస్టళ్లు వంటి ప్రదేశాల్లో రహస్య కెమెరాలపై ఉక్కుపాదం

షీ టీమ్స్‌తో సమన్వయం కోసం నోడల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచన



హైదరాబాద్: పబ్లిక్, ప్రైవేట్ ప్రదేశాల్లో రహస్య కెమెరాలతో మహిళలను చిత్రీకరించే వారిపై ఉక్కుపాదం మోపుతామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అందుకోసం 'షీ నేత్ర టీమ్స్'ను రంగంలోకి దింపినట్లు ఆయన వెల్లడించారు. హైదరాబాద్‌లో మహిళల భద్రతే లక్ష్యంగా షీ నేత్ర టీమ్స్‌ను ఆయన ప్రారంభించారు. భాగ్యనగరంలో 7 జోన్లకు

## తమిళనాడు తెలుగు యువశక్తి కీలక నిర్ణయం



చెన్నై: తమిళనాడులో నివసిస్తున్న తెలుగు ప్రజల హక్కులు, గౌరవం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తమిళనాడు తెలుగు యువశక్తి సంస్థ జరగబోయే ఎన్నికల నేపథ్యంలో కీలక రాజకీయ నిర్ణయం తీసుకున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ముఖ్యంగా తమిళనాడులో తెలుగు ప్రజల సమగ్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని,

# అమరావతిలో క్వాంటం నవశకం..

ఏప్రిల్ 14న దేశంలోనే తొలి టెస్ట్ ఫెసిలిటీని ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

★ రాజధాని అమరావతికి కీలక స్థానం కల్పించే దిశగా మరో చరిత్రాత్మక అడుగు

★ మూడు దశాబ్దాల క్రితం ఐటీ విప్లవంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన చంద్రబాబు

★ క్వాంటం టెక్నాలజీతో ఏపీ భవిష్యత్తుకు బలమైన పునాదులు

★ దేశంలో క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ కేంద్రాన్ని కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్



అమరావతి: ప్రపంచ సాంకేతిక పటంలో ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా రాజధాని అమరావతికి కీలక స్థానం కల్పించే దిశగా మరో చరిత్రాత్మక అడుగు పడుతోంది. నవశకం టెక్నాలజీ అయిన క్వాంటం కంప్యూటింగ్ రంగంలో దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన స్వదేశీ క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏప్రిల్ 14న ప్రారంభించనున్నారు. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ఈ ఫెసిలిటీ అందుబాటులోకి రావడంతో, దేశంలో క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ కేంద్రాన్ని కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవనుంది. గన్నవరంలోని మేధా టవర్స్‌లో 'అమరావతి 1క్యూవ్' పేరుతో, రాజధాని పరిధిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 'అమరావతి 1ఎస్' పేరుతో రెండు అత్యాధునిక క్వాంటం టెస్ట్ బెడ్స్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. ముఖ్యంగా ఎస్ఆర్ఎం వర్సిటీలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీని విద్యార్థులు, పరిశోధకుల కోసం 'ఓపెన్ యాక్సెస్' ప్రాతిపదికన అందుబాటులో ఉంచనున్నారు. దీని ద్వారా వారు క్వాంటం కంప్యూటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించి, పరిశోధనలు చేసేందుకు వీలు కలుగుతుంది. మూడు దశాబ్దాల క్రితం ఐటీ విప్లవంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన చంద్రబాబు, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీతో ఏపీ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నారు.

# వైసీపీ నేతలది గుంట నక్కల రాజకీయం - కేంద్ర మంత్రి రామ్మోహన్



శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ ఆధారితమని, జిల్లా ప్రజలకు సాగునీటి భద్రత కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. వంశధార నీటిని సద్వినియోగం చేసుకుని జిల్లాను సస్యశ్యామలం చేయాలని పూనుకున్నట్లు ఆయన చెప్పారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో శ్రీకాకుళంలో సాగునీటి వ్యవస్థను గాలికి వదిలేశారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. 2010లో వంశధార ట్రైబ్యునల్ ఏర్పాటు అయ్యిందని.. అప్పటి నుంచి నేరడి బ్యారేజ్ విషయంలో ఒడిశాతో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసినట్లు ఆయన చెప్పారు.

నేరడి బ్యారేజ్ సమస్యకు చెక్..

2024లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నేరడి బ్యారేజ్ సమస్యపై దృష్టి పెట్టామని ఈ సందర్భంగా రామ్మోహన్ చెప్పుకొచ్చారు. ఒడిశాలోనూ బీజేపీ ప్రభుత్వం రావటంతో సమస్య పరిష్కారానికి మార్గం సుగమం అయ్యిందని హర్షం వ్యక్తం చేశారు. వంశధార ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పు ఆధారంగా గెజిట్ నోటిఫికేషన్ తెచ్చుకున్నామని.. సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారమైందని తెలిపారు. దీనిపై వైసీపీ నేతలు ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. కేంద్ర మంత్రి అయినా తన మొదటి ప్రాధాన్యత జిల్లా అభివృద్ధికే అని రామ్మోహన్ స్పష్టం చేశారు.

## రాయలసీమ ప్రాజెక్టులపై చంద్రబాబు వివక్ష: అనంతపురం జిల్లా వైసీపీ నేతల ధ్వజం



రాయలసీమపై చంద్రబాబు కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారు

రాయలసీమకు దక్కాల్సిన న్యాయమైన నీటి వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తాం

రాయలసీమ ప్రాంత ప్రాజెక్టుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి చులకన భావం

# ఢిల్లీ రాజకీయాల్లోకి నితీశ్ కుమార్.. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం

ఢిల్లీ: బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో కీలక మలుపు తీసుకున్నారు. ఆయన రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ పరిణామంతో ఆయన ఇక జాతీయ రాజకీయాలకే పరిమితం కానున్నట్లు స్పష్టమైంది. త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్లు నితీశ్ స్వయంగా వెల్లడించారు. ఈ ప్రమాణస్వీకారంతో నితీశ్ కుమార్ తన ఖాతాలో ఓ అరుదైన ఘనతను చేర్చుకున్నారు. రాష్ట్ర శాసనసభ, శాసనమండలి, లోక్‌సభ, రాజ్యసభ.. ఇలా నాలుగు చట్టసభల్లోనూ సభ్యుడిగా పనిచేసిన కొద్దిమంది నేతల జాబితాలో ఆయన చేరారు. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం ఆయన గురువారమే ఢిల్లీకి చేరుకున్నారు. మార్చి 16న రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన నితీశ్, మార్చి 30న తన శాసనమండలి సభ్యత్వానికి (ఎమ్మెల్సీ) రాజీనామా చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఆయన ముఖ్యమంత్రి పదవి నుంచి కూడా తప్పుకోవాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా ఢిల్లీలో నితీశ్ కుమార్ మాట్లాడుతూ.. "బీహార్‌లో చాలా పనులు చేశాను. ఇక ఇక్కడే (ఢిల్లీ) ఉండి సేవ చేయాలని భావిస్తున్నాను.

## పశ్చిమబెంగాల్‌లో బీజేపీ మేనిఫెస్టో విడుదల

మొదటి పేజి తరువాయి

మేనిఫెస్టోను విడుదల చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. 15 ఏళ్ల మమతా బెనర్జీ పాలనపై ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారన్నా అమిత్ షా.. బెంగాల్‌లో చీకటి పాలన ముగుస్తుందన్నారు. వికసిత్ బెంగాల్ రోడ్‌మ్యాప్‌ను మేనిఫెస్టోలో పెట్టాం. పేదలకు ఆయుష్మాన్ భారత్ స్కీమ్ అమలు చేస్తామన్న అమిత్ షా.. రైతుల సంక్షేమం, యువత ఉపాధి అవకాశాలపై కీలక హామీలు ఇచ్చారు. మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చాక బెంగాల్‌లో యూసీసీ అమలు చేస్తామని తెలిపారు. భయం లేని బెంగాల్.. పునర్నిర్మాణమే తమ లక్ష్యం అన్న అమిత్ షా.. బీజేపీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చొరబాటుదారుల ఏరివేత.. 7వ పే కమిషన్ అమలు చేస్తామని తెలిపారు. "ఆరు నెలల్లో ఉమ్మడి పౌరస్మృతి అమలు. ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు డిఏ చెల్లిపులు. మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్. రాజకీయ హింస కేసులపై ముమ్మర దర్యాప్తు. బంగ్లాదేశ్ సరిహద్దులో ఫెన్సింగ్ కోసం భూముల కేటాయింపు. ఆవుల స్మగ్లింగ్ నిలిపివేస్తాం. దుర్గా సురక్ష స్క్వాడ్ ఏర్పాటు" చేస్తామని అమిత్ షా తెలిపారు.

## టీజీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్... పెరిగిన కరవు భత్యం

మొదటి పేజి తరువాయి

తాజా పెంపుతో ఆర్టీసీ ఉద్యోగుల డీఏ 50.7 శాతం నుంచి 52.8 శాతానికి చేరింది. ఈ నిర్ణయంతో సుమారు 38 వేల మందికి పైగా ఆర్టీసీ సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. డీఏ పెంపు నిర్ణయం 2026 జనవరి నుంచే అమల్లోకి వస్తుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల బకాయిలను రాబోయే నెలల్లో సప్లిమెంటరీ బిల్లుల ద్వారా విడతలవారీగా చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ డీఏ పెంపు వల్ల ఆర్టీసీపై ప్రతి నెలా అదనంగా రూ.2.82 కోట్ల ఆర్థిక భారం పడనుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని పునరుద్ఘాటించారు. సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగులకు ఏటా జనవరి, జులై నెలల్లో డీఏను సవరిస్తారు. గత ఏడాది జులైలో కూడా ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం 2.1 శాతం డీఏ పెంచింది. తాజాగా మరోసారి డీఏను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకం ఆర్టీసీకి ఆర్థికంగా ఊతమిస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగి, సంస్థ ఆదాయం వృద్ధి చెందింది.

## బీఆర్ఎస్ ఆరోపణలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన పొంగులేటి..

### - తాటాకు చప్పుళ్లకు బెదిరేది లేదని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. రాజకీయ విమర్శల విషయంలో మంత్రి పొంగులేటి మరింత ఘాటుగా స్పందిస్తూ, తమకు అంటిన బురదను అధికార పార్టీ నేతలకు అంటించాలని కొంతమంది ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలినా, కారుకూతలు కూసినా ఈ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని, ప్రతిపక్షాల తాటాకు చప్పుళ్లకు తాము బెదిరే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో నూతనంగా నిర్మించిన గోదాము ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ధాన్యం సేకరించిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా కింద ప్రతి ఎకరానికి రూ. 12,000 అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించేందుకు దానిని బంగాళాఖాతంలో కలిపి, పారదర్శకమైన 'భూ భారతి' విధానాన్ని తీసుకొచ్చామని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఎనభై వేల మంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తున్నామని, పండించిన సన్న బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించకుండా రేషన్ ద్వారా రాష్ట్రంలోని పేదలకు అందిస్తున్నామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, సీపీ సునీల్ దత్ మరియు పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుంపు మేస్త్రీ అంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా

### - కల్వకుంట్ల కవిత ఘాటు విమర్శలు

హైదరాబాద్: హైదరాబాద్ నగరాభివృద్ధి ముసుగులో జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ పరిధిలో భారీ ఎత్తున అవినీతి జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆమె, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రధానంగా హెచ్‌ఎండీఏ పరిధిలో సుమారు 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను విక్రయానికి పెట్టారని, అయితే ఆ నిధులను నగర అభివృద్ధికి వెచ్చించకుండా దారి మళ్లిస్తున్నారని ఆమె ఆరోపించారు. హెచ్‌ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా స్వయంగా ముఖ్యమంత్రే ఉన్నారని గుర్తు చేస్తూ, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఆయన అనుచరుల కనుసన్నల్లోనే పనులు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. ముఖ్యంగా టెండర్ల ప్రక్రియలో నిబంధనలను తుంగలో తొక్కారని కవిత ఆరోపించారు. గతంలో నామినేషన్ పద్ధతిలో జరిగిన పనుల కంటే, రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత సుమారు 1,140 కోట్ల రూపాయల కాంట్రాక్టులను అదే పద్ధతిలో అప్పగించారని, ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. పారదర్శకమైన టెండర్ల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండికొట్టి, కేవలం అవినీతి కోసమే 'ఫ్యూచర్ సిటీ' పేరుతో సరికొత్త నాటకాలకు తెరలేపారని విమర్శించారు. జీహెచ్‌ఎంసీ పాలన ప్రస్తుతం 'గుంపు మేస్త్రి' చేతుల్లో చిక్కి మహా అవినీతికి నిలయంగా మారిందని ఆమె వ్యాఖ్యానించారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో గతంలో సిట్ వేయించిన ముఖ్యమంత్రి, ఇప్పుడు అదే కాంట్రాక్టును ఎలా కొనసాగిస్తున్నారని ఆమె ప్రశ్నించారు.

## బట్టల దుకాణాల్లో రహస్య కెమెరాలకు చెక్.. రంగంలోకి షీ నేత్ర టీమ్స్..

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌లో మహిళల భద్రతే లక్ష్యంగా షీ నేత్ర టీమ్స్‌ను ఆయన ప్రారంభించారు. భాగ్యనగరంలో 7 జోన్లకు 7 ప్రత్యేక షీ నేత్ర టీమ్స్‌ను ఏర్పాటు చేశారు సీపీ సజ్జనార్. ఆయన తన చేతుల మీదుగా ఆయా బృందాలకు కెమెరా డిటెక్టర్ల అందజేశారు. మహిళల ఆత్మగౌరవం, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే రహస్య కెమెరాల గుట్టును ఈ బృందాలు రట్టు చేయనున్నాయి. నగరవ్యాప్తంగా హోటళ్లు, మాల్స్, హాస్టళ్లు వంటి ప్రదేశాల్లో రహస్య కెమెరాలపై ఉక్కుపాదం మోపనున్నాయి. ముఖ్యంగా బట్టల దుకాణాల్లోని ట్రయల్ రూమ్స్, ప్రైవేట్ ప్రదేశాల్లో ప్రత్యేక తనిఖీలు చేయనున్నారు. ఇకపై అత్యాధునిక కెమెరా డిటెక్టర్లతో ఆకస్మిక సోదాలు నిర్వహించనున్నారు. ఈ బృందాల ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడిన సీపీ సజ్జనార్.. బట్టల దుకాణాలు, హోటళ్లు, హాస్టళ్లు, మాల్స్ వంటి ప్రాంతాల్లో ఆడవారి భద్రత ఆయా సంస్థల యాజమాన్యాలదే అని తేల్చిచెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే సంస్థలు, సిబ్బందిని బ్లాక్‌లిస్టులో పెట్టే విధంగా చర్యలు ఉంటాయని చెప్పారు. ప్రతి సంస్థలో కస్టమర్ సేఫ్టీ ఇన్‌ఛార్జ్ నియామకం తప్పనిసరని ఆదేశాలిచ్చారు. షీ టీమ్స్‌తో సమన్వయం కోసం నోడల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీపీ సజ్జనార్ చెప్పారు.

## చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది: అనిత

చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ అంటే ఒక గౌరవమని ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు.

# మహిళా రిజర్వేషన్లపై బీజేపీ 'మాస్టర్ ప్లాన్'.. పార్లమెంటు బిల్లుకు ముందే దేశవ్యాప్త ప్రచారం!

మొదటి పేజి తరువాయి




2029 ఎన్నికల నుంచే చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా చట్టంలో అవసరమైన సవరణలు తీసుకువచ్చేందుకు రంగం సిద్ధమైంది.

పలు రాష్ట్రాల అధ్యక్షులతో నితిన్ నబీన్ కీలక భేటీ..

మహిళ బిల్లుపై దేశవ్యాప్త అవగాహన కల్పించేందుకు బీజేపీ జాతీయ నాయకత్వం వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగానే ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో పలు రాష్ట్రాల అధ్యక్షులతో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావుతో పాటు ఇరు రాష్ట్రాల ఇన్‌చార్జ్ కార్యదర్శులు హాజరయ్యారు. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడానికి ఉన్న ఈ ఐదు రోజుల్లో పలు రాష్ట్రాల వ్యాప్తంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలు..

ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మహిళ బిల్లు చర్చకు రానుంది. మూడు రోజుల్లోనే వీటికి ఆమోద ముద్ర వేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. మహిళా రిజర్వేషన్లను 2029 సాధారణ ఎన్నికల నుంచి అమల్లోకి తీసుకురావాలని మోదీ ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనివల్ల చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరుగుతుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రిజర్వేషన్ల అమలుకు, నియోజకవర్గాల పునర్విభజనకు బీజేపీ సర్కార్ సిద్ధమవుతోంది. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ప్రస్తుతం ఉన్న స్థానాల సంఖ్యను 50 శాతం వరకు పెంచాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. ఈ విషయంపై ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్ని పార్టీలతో సంప్రదింపులు జరిపారు.

మహిళా రిజర్వేషన్లపై భిన్నాభిప్రాయాలు..

మహిళా రిజర్వేషన్లకు అన్ని పార్టీలు మద్దతు ఇస్తున్నప్పటికీ, అమలు చేసే విధానంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విపక్ష పార్టీలు 2011 గణాంకాల కంటే, 2026 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. నియోజకవర్గాల సంఖ్య పెంచడం వల్ల దక్షిణ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందనే ఆందోళనల నేపథ్యంలో 2026 లెక్కల ప్రాధాన్యతను విపక్షాలు నొక్కి చెబుతున్నాయి. పార్లమెంటులో మహిళ బిల్లు ఆమోదం పొందిన తర్వాత దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీలు నిర్వహించి, మహిళా ఓటర్లను తమవైపు తిప్పుకోవాలని బీజేపీ భావిస్తోంది. 2029 ఎన్నికల ముఖచిత్రాన్ని మార్చే ఈ చట్ట సవరణ బిల్లు భారత ప్రజాస్వామ్యంలో ఒక మైలురాయిగా నిలవనుంది. ఈ కీలక బిల్లుపై పార్లమెంటులో ఎలాంటి చర్చ జరుగుతుందోనని దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# అమరావతిలో క్వాంటం నవశకం..

## ఏప్రిల్ 14న దేశంలోనే తొలి టెస్ట్ ఫెసిలిటీని ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



మూడు దశాబ్దాల క్రితం ఐటీ విప్లవంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన చంద్రబాబు, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీతో ఏపీ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నారు.

హార్డ్‌వేర్ తయారీకి కేంద్రంగా అమరావతి

కేవలం సాఫ్ట్‌వేర్ అల్గారిథమ్స్‌కే పరిమితం కాకుండా క్వాంటం కంప్యూటర్ల హార్డ్‌వేర్ తయారీలోనూ స్వయం సమృద్ధి సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం. ఈ ఆశయ సాధనలో భాగంగానే అమరావతిలో ఈ టెస్టింగ్ ఫెసిలిటీలను ఏర్పాటు చేశారు. మైనస్ 273 డిగ్రీల సెల్సియస్ అత్యంత శీతల ఉష్ణోగ్రత వద్ద పనిచేసే ఈ కేంద్రాల్లో, క్వాంటం కంప్యూటర్లకు అవసరమైన పరికరాలను పరీక్షించి, సర్టిఫికేషన్ ఇస్తారు. ఇటీవలే 30కి పైగా క్వాంటం హార్డ్‌వేర్ తయారీ సంస్థలతో సీఎం సమావేశమై, అమరావతిని దేశ క్వాంటం హార్డ్‌వేర్ నెట్‌వర్క్‌కు యాంకర్ నోడ్‌గా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. క్రయోజెనిక్స్, ప్రెసిషన్ ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో స్వదేశీ ఉపకరణాల తయారీకి ఈ కేంద్రం ఊతమివ్వనుంది.

గ్లోబల్ హబ్‌గా క్వాంటం వ్యాలీ

అమరావతిని ప్రపంచంలోని మొదటి 5 క్వాంటం హబ్‌లలో ఒకటిగా నిలపాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉద్దండరాయునిపాలెంలో 50 ఎకరాల్లో 'అమరావతి క్వాంటం వ్యాలీ'ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఇందులో భాగంగా అంతర్జాతీయ టెక్ దిగ్గజం ఐబీఎం భాగస్వామ్యంతో 133 క్యూబిట్ సామర్థ్యమున్న శక్తివంతమైన క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుంది. టీసీఎస్, ఎల్ అండ్ టీ, టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ వంటి సంస్థలు ఈ ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్నాయి. నూతన ఔషధాల ఆవిష్కరణ, వాతావరణ అంచనాలు, సెమీ కండక్టర్ల డిజైన్, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో కీలక పరిశోధనలకు ఈ కేంద్రం వేదిక కానుంది. ఇప్పటికే 80కి పైగా అంతర్జాతీయ సంస్థలు, వర్సిటీలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. క్వాంటం నైపుణ్యాల కల్పనలో భాగంగా ఐదేళ్లలో 45 లక్షల మంది నిపుణులను తయారు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది.

# సీడబ్ల్యూసీలో పార్లమెంటు వ్యూహాలపై అగ్ర నేతల చర్చ

మొదటి పేజి తరువాయి




తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు.

చర్చకు రానున్న ప్రధాన అంశాలు..

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది.

మహిళా రిజర్వేషన్ బిల్లు: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు.

నియోజకవర్గాల పునర్విభజన: 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు.

పశ్చిమాసియా సంక్షోభం: అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు.

పార్లమెంటు వ్యూహం: కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు.

రాజకీయ ప్రాధాన్యం

రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ జబెజ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది.

ఎన్నికల ప్రయోజనాల కోసమే పార్లమెంట్ సమావేశాలు: మల్లికార్జున ఖర్గే

సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

## వైసీపీ నేతలది గుంట నక్కల రాజకీయం - కేంద్ర మంత్రి రామ్మోహన్

మొదటి పేజి తరువాయి

శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్..

త్వరలో నేరడి బ్యారేజ్ పనులు ప్రారంభమవుతాయని.. రైల్వే జోన్ సాధించుకోవటం మరో విజయమంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఉద్దానం ప్రాంతంలోని ఏడు రైల్వేస్టేషన్లను కొత్త రైల్వే జోన్‌లో పెట్టించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. తిరుపతి వెళ్లే భక్తుల కోసం హంసఫర్ ఎక్స్‌ప్రెస్ ఇకపై శ్రీకాకుళం నుంచి బయలుదేరుతుందంటూ ఆయన గుడ్ న్యూస్ చెప్పారు. పలాసలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశామని.. పొందూరు ఖాదీకి జియో ట్యాగ్ సాధించామనీ వెల్లడించారు. కేంద్రం నుంచి జిల్లాకు అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చూస్తున్నానని రామ్మోహన్ పేర్కొన్నారు.

అభివృద్ధిని వైసీపీ జీర్ణించుకోలేదు..!

జిల్లాలో అభివృద్ధి జరుగుతుంటే వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్ ఆగ్రహించారు. ప్రజల కోసం పని చేసే నేతలైతే కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేసిన పనులను అభినందించాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మక ఘట్టమని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అమరావతి బిల్లుకు కాంగ్రెస్ కూడా మద్దతు ఇచ్చిందని.. జగన్ పార్టీ మాత్రం బిల్లు సందర్భంగా పార్లమెంట్ నుంచి వాకౌట్ చేసిందని మండిపడ్డారు. అమరావతి చట్టబద్ధత కోసం సీఎం చంద్రబాబు నాయుడు చాలా కృషి చేశారని చెప్పుకొచ్చారు. రాజధానిగా అమరావతికి రాష్ట్ర ప్రజలు ఎన్నికల ద్వారా సంపూర్ణ మద్దతు ఇచ్చారని చెప్పుకొచ్చారు.

వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదు..

అధికారంలో ఉన్నప్పుడు రాజధానిపై జగన్ మూడు ముక్కలాట ఆడారని.. ఇప్పుడూ అదే డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. అమరావతి పూర్తయితే చంద్రబాబు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్న భయం వైసీపీదని ఆరోపించారు. జాతీయస్థాయిలో చంద్రబాబుది ఓ ప్రత్యేక గుర్తింపని కొనియాడారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదనేది వైసీపీ అజెండా అయితే.. చంద్రబాబుది అభివృద్ధి అజెండా అని పేర్కొన్నారు. ప్రజలు ఛీ కొట్టినా వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదని.. చరిత్ర హీనులుగా మిగిలిపోవడం ఖాయమంటూ నిప్పులు చెరిగారు. విశాఖ రాజధాని పేరుతో వైసీపీ నేతలు భూదందా చేశారని ఆరోపించారు రామ్మోహన్ నాయుడు. త్వరలో భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు పూర్తవుతాయని.. కేంద్రం సహకారంతో రాష్ట్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ఒక పక్క అభివృద్ధి జరుగుతుంటే మరో పక్క వైసీపీ నేతలు గుంట నక్క రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి ఆగ్రహించారు.

## రాయలసీమ ప్రాజెక్టులపై చంద్రబాబు వివక్ష: అనంతపురం జిల్లా వైసీపీ నేతల ధ్వజం



అనంతపురం: చంద్రబాబుకి రైతుల కష్టాలు పట్టవని.. రాయలసీమ అంటే మొదటి నుంచి ఆయనకు చులకనేనని వైఎస్సార్‌సీపీ నేతలు అంటున్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాధన కోఏసం వైఎస్సార్‌సీపీ పోరును ఉధృతం చేసింది. ఈ క్రమంలో శుక్రవారం అనంతపురంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు అర్ధాంతరంగా నిలిపివేయడం వెనుక పెద్ద కుట్ర ఉంది. తాను చెబితేనే చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ఆపేశారని తెలంగాణ సీఎం రేవంత్ అంటున్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు స్పందించలేదు. రాయలసీమ అంటే చంద్రబాబు కు ఎందుకు చులకన?. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సీమ ప్రాజెక్టులకు ఇన్సూరెన్స్ వంటిది మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ.. తెలంగాణకు మేం వ్యతిరేకం కాదు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు నిలిపివేయడం దుర్మార్గం. ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరి అనుమానాస్పదంగా ఉంది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు పూర్తయితేనే తెలంగాణ మాదిరి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 800 అడుగుల్లో నీరు తీసుకోవచ్చు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 854 అడుగుల్లో నీరు తరలించటం అసాధ్యం. నీటి వాటాలు ఖచ్చితంగా తీసుకొచ్చేందుకే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉపయోగపడుతుంది. రాయలసీమ పై ముఖ్యమంత్రి చంద్రబాబు కక్ష సాధింపు తో వ్యవహరిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై చంద్రబాబు ఎందుకు మౌనంగా ఉన్నారు?. సీఎం రేవంత్ కోరితే... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆపేస్తారా??. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు దొంగ ప్రాజెక్టు అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అంటున్నారు. దొంగ ప్రాజెక్టు అయితే మీరెందుకు వెయ్యి కోట్ల రూపాయల బిల్లులు విడుదల చేశారో పయ్యావుల కేశవ్ చెప్పాలి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు పూర్తయితేనే సీమ ప్రాజెక్టు లకు నీరు అందుతుంది. చంద్రబాబు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలి. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ సాగు తాగు నీటి కష్టాలు తీర్చిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిదే. అదే స్ఫూర్తి ని కొనసాగించేందుకే వైఎస్ జగన్ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు చేపట్టారు. రాయలసీమకు అడుగడుగునా అన్యాయం చేసిన ఘనుడు చంద్రబాబు. హైకోర్టు, ఎయిమ్స్, ఇతర ప్రాజెక్టులను ఇతర ప్రాంతానికి తరలించారు. రాయలసీమ అభివృద్ధి పై చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు చిత్తశుద్ధి ఏది?. సీమ వాసులు టీడీపీ కూటమికే పట్టం కడితే... మీరు చేస్తున్నది ఏమిటి?. సీఎం రేవంత్ రెడ్డి చెప్పేదాకా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ఆగిపోయాయని చాలా మందికి తెలియదు. టీడీపీ కూటమి కి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది ఈ సమావేశంలో.. మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై. వెంకట్రామిరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, మాజీ ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు తెలుగు యువశక్తి కీలక నిర్ణయం

మొదటి పేజి తరువాయి



ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ముఖ్యంగా తమిళనాడులో తెలుగు ప్రజల సమగ్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, తాను తాళి నియోజకవర్గం నుండి పోటీ చేయకుండా.. ప్రజా ప్రయోజనాల కోసం, సమాన హక్కుల కోసం మరింత బలంగా పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. "తమిళనాడులో సుమారు 70--80 లక్షల తెలుగు ప్రజలు నివసిస్తున్నారు. ముఖ్యంగా ఈ జిల్లాల్లో అధిక ప్రభావం ఉంది. చెన్నై, తిరువళ్లూర్, కాంచీపురం, తిరువన్నామలై, వెల్లూర్, కృష్ణగిరి, సేలం, ఈరోడ్, కోయంబత్తూర్, మధురై, తిరుచ్చి, తంజావూరు, చెంగల్పట్టు ఈ ప్రాంతాలు అనేక నియోజకవర్గాల్లో ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే శక్తిగా ఉన్నాయి...సీఎం స్టాలిన్ నాయకత్వంలో తెలుగు సంతతికి చెందిన నాయకులకు గౌరవప్రదమైన స్థానం లభించింది. సుమారు నలుగురు తెలుగు మంత్రులు మంత్రివర్గంలో ఉన్నారు. దాదాపు 20--25 మంది ఎమ్మెల్యేలు తెలుగు ప్రజలను ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇది తెలుగు ప్రజలకు సమాన అవకాశాలు, గౌరవం కల్పించే సమగ్ర పాలనకు నిదర్శనం"అని కేతిరెడ్డి పేర్కొన్నారు. సినీ నటి కస్తూరి... తెలుగు ప్రజలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సమయంలో, తమిళనాడు ప్రభుత్వం తక్షణమే స్పందించి.. తెలుగు ప్రజల గౌరవాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకుంది. ఈ సంఘటన ద్వారా తెలుగు ప్రజల గౌరవం, స్వాభిమానం కాపాడటంలో ప్రస్తుత ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో స్పష్టమవుతుంది. తమిళనాడు తెలుగు యువశక్తి.. రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తుంది. తెలుగు ఓటర్లను ఏకతాటిపైకి తీసుకువస్తుంది. డీఎంకే, ఆ పార్టీ కూటమి అభ్యర్థుల విజయానికి కట్టుబడి పనిచేస్తుంది. తమిళనాడులో తెలుగు ప్రజల భద్రత, గౌరవం, ప్రాతినిధ్యం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న ప్రభుత్వం డీఎంకే మాత్రమే. ఈ ఎన్నికల్లో డీఎంకే విజయం ఖాయం" అని కేతిరెడ్డి పేర్కొన్నారు.

# పామ్ ఆయిల్ సాగుపై దృష్టి సారించాలి

## పతాంజలి మేనేజర్ ఎస్ రమణారెడ్డి



కొత్తపల్లి ఏప్రిల్ 11 యువతరం న్యూస్ : రైతులు ఆయిల్‌పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని పతాంజలి మేనేజర్ ఎస్. రమణ రెడ్డి, రైతులకు సూచించారు. ఆయన శనివారం మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో ఉద్యాన శాఖ మరియు పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కన్పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతుకు ఒక ఎకరాకు 50 మొక్కలు చొప్పున సంవత్సరం వయసుగల మొక్కలను ఉచితంగా అందిస్తామన్నారు. ఒక హెక్టార్కు పదివేల 500 రూపాయల చొప్పున ఆయిల్ ఫామ్ పంట కాయ ఖర్చులకు అంతర్ పంట సాగు కొరకు ప్రోత్సాహకం లభిస్తుంది అన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు సాగు చేసుకుంటే 4వ సంవత్సరం నుంచి దిగుబడినిస్తూ 20 సంవత్సరాల పాటు దిగుబడి సంవత్సరానికి లక్ష నుండి లక్ష 50 వేల వరకు ఎకరానికి ఆదాయం వస్తుందన్నారు.. పంట సాగు చేసుకునేందుకు ప్రధానంగా నీటి వసతి కలిగి ఉండాలని ఆసక్తి గల రైతులు రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమం లో సహాయకులు ఎన్.విజయ్, అగ్రికల్చర్ ఏఈఓ ఎం శ్రీనివాసులు, మరియు పిఎఫ్ఎల్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు



కొత్తపల్లి ఏప్రిల్ 11 యువతరం న్యూస్ : మహాత్మా జ్యోతి రావు పూలే ఆశా జ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త అని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. సంపత్ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. స్వాములు, టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి,సొసైటీ ఛైర్మెన్ నాగేశ్వరావు యాదవ్ అన్నారు.వారు శనివారం మండలంలోని గుమ్మడాపురం గ్రామంలో మహాత్మా జ్యోతి రావు పూలే 200 జయంతి సందర్భంగా ఉపాధిపనుల వద్ద కేవీపిఎస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారు అన్నారు. సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు. అటువంటి ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, మహాత్మ జ్యోతిరావు పూలేను యువత స్పూర్తిగా తీసుకొని అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ విజయకుమార్, శ్రీనివాస నాయక్, అర్ యం పి డాక్టర్ రాము, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఆరోగ్యానికి పోషకాహారం తీసుకోవాలి





కొత్తపల్లి ఏప్రిల్ 11 యువతరం న్యూస్: మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం ఎంతో అవసరమని కొత్తపల్లి అంగన్వాడీ టీచర్ యం. మరియమ్మ గర్భవతులకు బాలింతలకు వారి భర్తలకు పోషక ఆహారం గురించి అవగాహన కల్పించారు.ఆమె మాట్లాడుతూ తల్లి, శిశుపోషణ, మెదడు అభివృద్ధికి పోషకాహారం తోడ్పాటునిస్తుందన్నారు. శిశువు ప్రారంభ దశ ప్రేరణతో మూడేళ్లల్లో, ఆధారిత విద్య 3-6ఏళ్లు టైం తగ్గించడంలో తల్లిదండ్రులు, సమాజం పాత్ర, అంగన్వాడీల కోసం సమాజ మద్దతు సమీకరణ అంశాలపైన ఏప్రిల్ 9వ తేదీ నుండి 23 వరకు అవగాహన కల్పించనున్నట్లు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ దేవి,అంగన్వాడి వర్కర్ మరియమ్మ, ఆశా వర్కర్ టి లలితమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జన గణనను పాలదర్శకంగా నిర్వహించాలి



కొత్తపల్లి ఏప్రిల్ 11 యువతరం న్యూస్ : పారదర్శ కంగా నిర్వహించాలని డిప్యూటీ ఎమ్మార్వో అరుణ సిబ్బందికి సుచించారు .ఆమె శనివారం క్షేత్రస్థాయిలో ముమ్మరంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జన గణ ఇంటింటి సర్వేలోఇంటింటిలో ఎంతమంది జనాభా వారి స్థితిగతులు ఏంటి అనే వివరాలను కొత్తపల్లిలో ప్రాక్టికల్ గా నిర్వహించుతున్నారు 50 సచివాలయ ఉద్యోగస్తులకు ఎలా సర్వే చేయాలని ఇంటికి తిరిగి ప్రతి ఇంటిలో జనాభాలో ఉద్యోగస్తులు ఎవరన్నా చేస్తుంటే వాటి వివరాలు ఇంటిలో ఏమన్నా వెహికల్ ఉంటే వాటి వివరాలు మట్టి మిద్దెన సిమెంట్ అని అన్ని క్లుప్తంగా సర్వే చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమం లో ట్రైనర్ టీచర్ అబ్రహం మరియు గ్రామ వీఆర్వోలు రాజశేఖర్ వేణుగోపాల్ అధికారులు పాల్గొన్నారు

# మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు





కొత్తపల్లి ఏప్రిల్ 11 యువతరం న్యూస్ : మహాత్మా జ్యోతి రావు పూలే ఆశా జ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త అని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. సంపత్ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. స్వాములు, టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి,సొసైటీ ఛైర్మెన్ నాగేశ్వరావు యాదవ్ అన్నారు.వారు శనివారం మండలంలోని గుమ్మడాపురం గ్రామంలో మహాత్మా జ్యోతి రావు పూలే 200 జయంతి సందర్భంగా ఉపాధిపనుల వద్ద కేవీపిఎస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారు అన్నారు. సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు. అటువంటి ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, మహాత్మ జ్యోతిరావు పూలేను యువత స్పూర్తిగా తీసుకొని అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ విజయకుమార్, శ్రీనివాస నాయక్, అర్ యం పి డాక్టర్ రాము, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం







**విద్యతో నే సమాజ మార్పు సాధ్యం.**

**కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు.**

**సమాజ శ్రేయస్సు కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే.**

**అక్షరాస్యత పెంపు, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి అవసరం.**


**జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్.**

కర్నూలు ప్రతినిధి ఏప్రిల్11 యువతరం న్యూస్: జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం , విద్యతోనే సమాజ మార్పు సాధ్యం మని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పూలే జన్మదిన సందర్భంగా పేర్కొన్నారు. శనివారం నగరంలోని జ్యోతి రావు పూలే 200వ జయంతి సందర్భంగా బిర్లా గేట్ సర్కిల్లో జ్యోతి రావు పూలే విగ్రహానికి కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పాణ్యం శాసన సభ్యులు గౌరు చరితా రెడ్డి, బి.సి, వివిధ సంఘ నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించి , అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సభలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. మూఢనమ్మకాలు ఎక్కువగా ఉన్న కాలంలో జన్మించిన పూలే వాటి నిర్మూలన కోసం విద్యను ఆయుధంగా ఎంచుకుని సమాజ మార్పుకు కృషి చేశారని ఆయన అన్నారు. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే నిలిచారని గుర్తుచేస్తూ, మహిళా విద్యకు వారు చేసిన సేవలు అపారమని తెలిపారు. విద్య ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేయడమే కాకుండా, వితంతువులకు ఆశ్రయం కల్పించడం వంటి సంస్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. పూలే ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విద్యతోనే వ్యక్తి మరియు సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యశించాలని కోరారు . బీసీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత పెరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ, తనకు ఎంపీగా అవకాశం కల్పించడం జరిగింది. రాబోయే ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో పార్లమెంట్ లో మహిళా బిల్లు ఆమోదం పొందుతుంది అన్నారు. రాష్ట్రం లో పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశముందని, అందులో మహిళలకు ప్రాధాన్యత పెరుగుతుందని చెప్పారు. అలాగే శాసనసభ సీట్లు కూడా పెరగనున్నాయని వెల్లడించారు. ఐక్యతతో ఉంటేనే బిసి సమాజ అభివృద్ధి సాధ్యమని, బీసీల సాధికారత కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బీసీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, ఎన్టీ రామారావు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కర్నూలులో బీసీ భవనం ఏర్పాటు చేయాలని సూచిస్తూ, మంత్రి టీజీ భరత్ గుప్తా రూ.1 కోటి నిధులు మంజూరు చేశారని, ప్రస్తుతం ఉన్న బిసి భవన్ కొరకు ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎమ్మిగనూరులో వాల్మీకి భవన్‌కు రూ.25 లక్షలు, ఆదోనిలో రాజక కార్పొరేషన్ భవన్‌కు రూ.15 లక్షలు, కురవ భవన్‌కు రూ.1 కోటి, ఎమ్మిగనూరులో చేనేతల అభివృద్ధికి రూ.1 కోటి ఎం పి నిధులు కేటాయించినట్లు వివరించారు.బీసీలు మరింత చైతన్యవంతులు కావాలని, వివిధ కుల వృత్తులకు పనిముట్లు అందించే కార్యక్రమాలు త్వరలో అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు అన్నారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమల్లోకి రానుందని పేర్కొంటూ, సమాజంలో సమానత్వం, న్యాయం సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ బస్తిపాటి నాగరాజు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించిన పూలే 1890 వరకు సమాజ హితానికి నిరంతరం కృషి చేస్తూ, మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం గొప్ప పోరాటం సాగించారని తెలిపారు. మహిళలపై ఉన్న వివక్షను తొలగించడానికి, వారికి విద్యాబోధన అందించేందుకు ఆయన జీవితాంతం చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే వివాహం చేసుకున్నప్పటికీ తన భార్య సావిత్రిబాయి పూలే కి చదువు నేర్పించి, ఆమె ద్వారా సమాజంలోని మహిళలకు విద్య అందించే కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. అప్పటి కాలంలో బిసి మరియు నిమ్నజాతులలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉండేదని, ఆ పరిస్థితిని మార్చేందుకు పూలే విశేష కృషి చేశారని తెలిపారు. బాల్య వివాహాలు, కుల వివక్షత వంటి సామాజిక సమస్యలపై ఆయన చేసిన పోరాటం ఈ తరానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో అక్షరాస్యత శాతం కేవలం 57 శాతం మాత్రమే ఉండగా, మహిళల అక్షరాస్యత 37 శాతం మాత్రమే ఉండటం ఆందోళనకరమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. 150 సంవత్సరాల క్రితం ప్రారంభమైన విద్యా ఉద్యమం ఉన్నప్పటికీ, ఇప్పటికీ సమాజంలో పూర్తిస్థాయి మార్పు రావాల్సి ఉందని సూచించారు. ప్రత్యేకంగా జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఇంకా బాల్య వివాహాలు, అక్షరాస్యత లోపం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని, వీటిని నిర్మూలించడానికి స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా గతంలో వితంతువులకు విద్యను అందించడం ద్వారా సమాజంలో గౌరవం కల్పించాలనే పూలే ఆశయాన్ని నేటి తరము కొనసాగించాలని తెలిపారు. బాల్య వయస్సులో వివాహాలు చేయకుండా, పిల్లలకు మంచి విద్య అందిస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని, తల్లిదండ్రులు ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా బిసి వెల్ఫేర్ అధికారిని ప్రసూన మాట్లాడుతూ... ఎంపీ నాగరాజు కేటాయించిన కోటి రూపాయల నిధులతో జిల్లాలోని 20 బీసీ హాస్టల్లో మరమ్మత్తులు చేయించగలిగామని వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ...జిల్లాలో బీసీలకు ఉన్న సమస్యలను నాయకులందరూ కలిసి ఒక పద్ధతి ప్రకారం పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. వారికి సరియైన విద్య అందించడం , బాల్య వివాహాలను అరికట్టడం మరియు వారి అభివృద్ధికి బ్యాంకుల ద్వారా లోన్లు ఇప్పించడం వంటి కార్యక్రమాలకు కృషి చేయాలని సూచించారు.జ్యోతిబాపూలే వేషధారుడు అరవింద్ అందరినీ ఆకర్షించాడు. బిసి పాఠశాల విద్యార్థినులు జ్యోతి బా పూలే పై ప్రదర్శించిన నృత్య రూపకం సభికుల ను ఆకర్షించింది. ఈ సమావేశం లో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని ప్రసూన, బిసి ఈడి జాకిర్ హుస్సేన్ , జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ , కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప , బి సి నాయకులు నక్కమిట్టల శ్రీనివాసులు , కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , బిసి సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మా , డైరెక్టర్ లు కురువ కార్పొరేషన్ పర్ల శ్రీను,వాల్మీకి కార్పొరేషన్ మంజునాథ్, నాయీ కార్పొరేషన్ విజయకుమార్, నాయకులు మురళి,రెడ్డి పోగు రాజకుమార్,రామకృష్ణ,వడ్డెర సంఘం చంద్రిక, శకుంతలమ్మ , ఉల్చాల లక్ష్మీనారాయణ , ధనుంజయ ఆచార్య , బీజేపీ లక్ష్మీకాంతన్న , శాలివాహన సంఘం నాగన్న , మురళి, బాలసంజన్న, వాడాల నాగరాజు, బిసి సంఘం కన్వినర్ నాగేష్ , శాలివాహన మధు,మొదలగు సంఘాల నాయకులు సభను ఉద్దేశించి పూలే గురించి ప్రసంగించి పాల్గొన్నారు.

# సమాజంలో సమానత్వం కోసం మార్గం చూపిన మహనీ యుడు మహాత్మ జ్యోతిరావు పూలే



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు.





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 11 యువతరం న్యూస్:బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడి, సమాజంలో సమానత్వం కోసం మార్గం చూపిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా, ఆయనను స్మరించుకుంటూ వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.


**ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ...**

సమాజంలో అణగారిన వర్గాలకు విద్యా హక్కులు కల్పిస్తూ, మహిళల సాధికారతకు పునాది వేసిన మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం అనే విలువలు నిలబెట్టడంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పూలే ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళ నేతలు, అనుబంధ విభాగాలలో వివిధ హోదాల్లో ఉన్నవారు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షరీఫ్ నగర్‌లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**పూలే ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి:**

**ఓబీసీ మోర్చా జిల్లా కన్వీనర్ పి. నాగేంద్రుడు.**



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 11 యువతరం న్యూస్ :పాణ్యం/కల్లూరు, ఏప్రిల్ 11పాణ్యం నియోజకవర్గ పరిధిలోని షరీఫ్ నగర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఓబీసీ మోర్చా కన్వీనర్ పి. నాగేంద్రుడు ముఖ్య అతిథిగా పాల్గొని, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే: ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పి. నాగేంద్రుడు ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ.. "భారతదేశంలో సామాజిక విప్లవానికి నాంది పలికిన మహనీయుడు జ్యోతిరావు పూలే. కుల వివక్ష లేని సమాజం కోసం, మహిళా విద్య కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిది. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్నే ధారపోసిన ధన్యజీవి ఆయన" అని కొనియాడారు.

**ప్రసంగంలోని ముఖ్యాంశాలు:**

విద్యతోనే విముక్తి: "విద్య అనేది కేవలం కొందరి సొత్తు కాకూడదని, సమాజంలోని అట్టడుగు వర్గాలకు కూడా చదువు అందాలని నాడే గొంతెత్తిన విజేత పూలే. ఆయన చూపిన బాటలోనే నేడు ఓబీసీ వర్గాలు చైతన్యవంతం కావాలి." సమాజ సేవలో భాగస్వామ్యం: "మహాత్మా పూలే ఆశయాలను కేవలం మాటలకు పరిమితం చేయకుండా, ప్రతి ఒక్కరూ వారి జీవితాల్లో ఆచరించాలి. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఓబీసీ మోర్చా ఎల్లప్పుడూ అండగా ఉంటుంది." ఈ కార్యక్రమంలో నాగేంద్రుడు ప్రసంగం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. పూలే బాటలో నడిచి బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు, షరీఫ్ నగర్ ప్రముఖులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# కర్నూలు జిజిఎచ్ లో 'విశ్రామ్ సదన్' నిర్మాణ పనులపై ఉన్నత స్థాయి సమీక్ష...

కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 11 యువతరం న్యూస్ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగుల సహాయకుల వసతి సౌకర్యార్థం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (సి ఎస్ ఆర్ ) నిధులతో నిర్మించడానికి తలపెట్టిన 'విశ్రామ్ సదన్' ప్రాజెక్టుపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు పవర్ గ్రిడ్ మరియు ఎన్బీసీసీ ప్రతినిధులతో ఈరోజు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గత నవంబర్ 25న ప్రాథమిక చర్చలు జరిగిన నేపథ్యంలో, నేడు పనుల పురోగతి మరియు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... విశ్రామ్ సదన్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే మాస్టర్ ప్లాన్ మరియు డిజైన్లు సిద్ధమయ్యాయని, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సమీపంలో త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.త్వరలో అవసరమైన గ్రౌండ్ వర్క్ పూర్తి చేసి, శంకుస్థాపన కార్యక్రమానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.రూ. 14.6 కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్న ఈ 150 పడకల భవనాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ 18 నెలల కాలపరిమితిలోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎన్బీసీసీ అధికారులను ఆదేశించారు. దీనివల్ల రోగి అటెండెంట్లకు ఆసుపత్రి ప్రాంగణంలో విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు.ఈ విశ్రామ్ సదన్‌ను కేవలం రోగుల సహాయకుల కోసం మాత్రమే కేటాయించడం జరుగుతుందని,150 పడకల సామర్థ్యంతో ఉండే ఈ భవనం రోగుల సహాయకులకు అనుకూలంగా ఉండే లాగున మరియు అత్యంత పరిశుభ్రంగా నిర్వహించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.భవనం పూర్తయిన తర్వాత వసతి పొందే అటెండెంట్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకునేలా పారదర్శకమైన విధానాన్ని అమలు చేస్తామని, భద్రత మరియు పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు.దూర ప్రాంతాల నుండి వచ్చే పేద రోగుల సహాయకులకు ఆసుపత్రి ఆవరణలో సురక్షితమైన నీడ కల్పించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు.

# జిల్లా వ్యాప్తంగా “మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ డే ”









మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా “ఆపరేషన్ వజ్రప్రహార్” లో భాగంగా విస్తృత తనిఖీలు.

సరైన పత్రాలు లేని 48 వాహనాలు స్వాధీనం .

కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 11 యువతరం న్యూస్: జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం “ఆపరేషన్ వజ్రప్రహార్” లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ పర్యవేక్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పోలీసు సబ్ డివిజన్‌లలో శనివారం మెగా కార్డన్ డ సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు. పత్తికొండ సబ్ డివిజన్ తుగ్గలి మండలంలోని రామళ్ళ గ్రామం, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ - కడివెళ్ళ గ్రామం , ఆదోని సబ్ డివిజన్ - ఆదోని టౌన్ లో , కర్నూలు సబ్ డివిజన్ - కర్నూలు , బి. తాండ్రపాడు గ్రామం టి వి 9 కాలనీలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించారు.మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది మొత్తం 240 మంది పాల్గొన్నారు. విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. 2 వేల మంది వ్యక్తులను తనిఖీలు చేశారు.4 వందల వాహనాలను తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 48 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక , చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు.సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా “ఆపరేషన్ వజ్రప్రహార్” లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు.ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి , కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, సిఐలు, ఎస్సైలు , ఈగల్ టీం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో కోట్ల రాఘవేంద్ర రెడ్డి పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు



డోన్ లో నూతనగా ఏర్పాటుచేసిన మైఖేల్ స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల








(డోన్ ప్రతినిధి ఏప్రిల్ 11 యువతరం న్యూస్) : నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని డిగ్రీ కాలేజ్ వెనుకాల నూతనంగా ఏర్పాటు చేసిన మైఖేల్ స్విమ్మింగ్ పూల్ ను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, ప్రారంభించారు. అదేవిధంగా యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేకు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేద తీరటానికి ఎంతో ఆహ్లాదకరంగా పట్టణంలో మైఖేల్ స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేయడం శుభ పరిమాణం అని ఇక్కడికి వచ్చే వారికోసం ఏర్పాటు చేసిన పలు రకాల ఆటవిడుపులు ఎంతో బాగున్నాయని ప్రజలంతా తమ కుటుంబ సభ్యులతో ఇక్కడకు వచ్చి ఆనందంతో సేద తీరాలని తెలిపారు.డోన్ పట్టణ అధ్యక్షుడు టీ.యి.రాఘవేంద్ర గౌడ్, జనసేన పార్టీ నాయకులు ఆలా మోహన్ రెడ్డి, మాట్లాడుతూ ఊరికి చివర ఎంతో ఆహ్లాదకరంగా మైకెల్ స్విమ్మింగ్ పూల్ ను పట్టణ ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మించడం యజమాని మైకెల్ ను అభినందిస్తున్నామని పిల్లలు ఈత నేర్చుకోవడానికి ఈ స్విమ్మింగ్ పూల్ ఎంతో ఉపయోగపడుతుందని పెద్దలు పిల్లలు మహిళలు ప్రతి ఒక్కరు ఇక్కడికి వచ్చి ఆనందంతో గడపటానికి ఈ స్విమ్మింగ్ పూల్ చాలా ఆహ్లాదకరంగా ఉందని దీనిని ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ యజమాని మైకెల్ కు అభినందనలు తెలుపుతున్నట్లు తెలియజేశారు.స్విమ్మింగ్ పూల్ యజమాని మైకెల్ మాట్లాడుతూ ఈరోజు మేము ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ ను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం ఏమనగా ఈత నేర్చుకోవడానికి అని చాలామంది వాగులు వంకల్లోకి వెళ్లి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని పట్టణానికి సమీపాన స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈత నేర్చుకోవాలనుకునే వాళ్లకు నేర్పించడానికి ట్రైనింగ్ మాస్టర్లు ఉన్నారని మా స్విమ్మింగ్ పూల్ యొక్క ప్రత్యేకత ఏమనగా ఇక్కడకు వచ్చే వారికోసం ఆహ్లాదకరమైన గేమ్ జోన్లను,టాకింగ్ పక్షులను,రకరకాల ఫుడ్ ఐటమ్స్ లు అనుకూలమైన ధరలకు ఏర్పాటు చేయడం జరిగిందని స్విమ్మింగ్ పూల్ లోని ప్రత్యేకతను గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డోన్ టిడిపి పట్టణ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్, టిడిపి సీనియర్ నాయకుడు చంద్ర పల్లె లక్ష్మీనారాయణ, హుసేనాపురం సింగిల్ విండో సీమ సుధాకర్ రెడ్డి,టిడిపి సీనియర్ నాయకుడు ఆర్ నాగరాజు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా నివాళులర్పించిన...

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ...





బుక్కరాయసముద్రం ఏప్రిల్ 11 యువతరం న్యూస్ :- అనంతపురం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పూలమాల వేసి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసి, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులని పేర్కొన్నారు.జ్యోతిరావు పూలే సామాజిక విప్లవకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని తెలిపారు.

## రేపల్లెలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





రేపల్లె, ఏప్రిల్ 11, యువతరం న్యూస్: రేపల్లె పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కులవ్యవస్థను ధిక్కరించి సమ సమాజ స్థాపనకు కృషి చేసిన సామాజిక తత్వవేత్త, మహిళా విద్యకు పునాది వేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ గారి సోదరుడు అనగాని శివప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన త్యాగాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు టి మల్లికార్జున రావు, చందు నాగమల్లేశ్వరరావు, దొంగ జయప్రద, కొండవీటి అగస్త్య, ఎన్ వి ఉమామహేశ్వర రావు, అల్లు రాజయ్య కుమార్, శివసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని మహాత్మా పూలేకు నివాళులర్పించారు.

## రేపల్లె ఆర్డీవో కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



రేపల్లె, ఏప్రిల్ 11, యువతరం న్యూస్: రేపల్లె రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీమతి బి. శ్రీదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన విశేష కృషిని స్మరించుకొని కొనియాడారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

## భారత సామాజిక ఉద్యమాలకు, స్త్రీ విద్యకు నాంది పలికిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే



రేపల్లె, ఏప్రిల్ 11, యువతరం న్యూస్: ఆధునిక భారతదేశంలో సామాజిక ఉద్యమాలకు బాటలు వేసి నవయుగ సామాజిక విప్లవోద్యమ పితామహుడిగా కీర్తించబడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకా పూర్ణచంద్రరావు పేర్కొన్నారు. శనివారం బార్ అసోసియేషన్ మందిరంలో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే ఆయన సహచరిణి సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, దేశంలో కుల అసమానతలను నిర్మూలించేందుకు, స్త్రీల హక్కుల కోసం నిరంతర పోరాటం సాగించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. వితంతు పునర్వివాహాలకు ప్రోత్సాహం ఇచ్చి, తన భార్య సావిత్రిబాయి పూలే కు విద్యాబోధన చేసి, ఆమె ద్వారా బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించిన గొప్ప సంస్కర్తగా ఆయన నిలిచారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పి.హానోక్, సీనియర్ న్యాయవాదులు కేసన రామస్వామి, దారం సాంబశివరావు, కేశన వెంకట గోపాలరావు, ఓ.రాంబాబు, గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, ఎండూరు రాజేష్, పి నాగాంజనేయులు, జి విజయ కుమారి, ఎండి జహంగీర్ బేగ్, ఎం పవన్ కుమార్, బడుగు వెంకట నారాయణ, దవ రమేష్ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు







కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 11 యువతరం న్యూస్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం మహాత్మా పూలే చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణ మోహన్ పేర్కొన్నారు.ఈ సంధర్భంగా పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది కలిసి మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నారాయణ, పోతల రాజు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## మహనీయుడు జ్యోతిరావు పూలే 200 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు



కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 11 యువతరం న్యూస్: కర్నూలు నగరంలో మహనీయుడు జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా కర్నూలు నగరంలోని బిర్లా గేట్ సమీపంలోని పూలే సర్కిల్ వద్ద నివాళి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సీపీ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మరియు కర్నూల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్.వి. మోహన్ రెడ్డి మరియు కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరై, జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే సామాజిక న్యాయం, సమానత్వం, విద్యా విస్తరణ కోసం చేసిన సేవలు అపారమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సూపరింటెండెంట్ తనిఖీ





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 11 యువతరం న్యూస్ : కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె . వెంకటేశ్వర్లు శనివారం ఆసుపత్రిలోని ఎఎంసి వార్డును సందర్శించారు. వార్డులో ప్రస్తుతం జరుగుతున్న ఎలక్ట్రికల్ పనులను అలాగే నూతన ఆక్సిజన్ ప్యానెల్ బోర్డ్స్ ను అమర్చడం వంటి పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. పనుల నాణ్యతను తనిఖీ చేసి, విద్యుత్ మరియు ఆక్సిజన్ సౌకర్యాల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు.అనంతరం, వార్డులో రోగులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించారు. వైద్య సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్న సూపరింటెండెంట్ గారు రోగులకు నిరంతరం అందుబాటులో ఉండి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఆసుపత్రి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని, రోగుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



అనకాపల్లి ప్రతినిధి ఏప్రిల్ 11 యువతరం న్యూస్;అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే కొణతాలఅనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ శనివారం సమీక్ష నిర్వహించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జీవీఎంసీ అధికారులతో జరిగిన ఈ సమావేశంలో, కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే, త్వరలో చేపట్టబోయే పనుల వివరాలను కూడా పరిశీలించారు. ఈ సమీక్షలో జోనల్ కమిషనర్ చక్రవర్తి కూడా పాల్గొన్నారు.

## చోడవరం లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహణ



అనకాపల్లి బ్యూరో ఇంచార్జ్ ఏప్రిల్ 11 యువతరం న్యూస్: చోడవరం అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఈరోజు చోడవరం పార్టీ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు పూలే మహాశయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే గారి సేవలు అపారమని కొనియాడారు. ఆయన ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, టౌన్ పార్టీ అధ్యక్షులు ఎర్రంశెట్టి చిన్న, బొబ్బిలి ప్రసాద్, ఎంపీటీసీ రూపా దేవి, మాజీ వార్డు సభ్యులు టి. శ్రీనివాస్, నేమాల హరి, పట్నాల సంతోష్, రొంగళి దివ్య, రొంగళి మంగా, యువ నాయకులు సకురు కోటేశ్వరరావు, నౌడు సుధాకర్, పాల సంఘం అధ్యక్షులు ఈర్లి శ్రీనివాస్, మాదిరెడ్డి జోగి నాయుడు, ముడుసు గోవింద్, పార్ధురాజు వర్మ, కండిపల్లి అప్పలరాజు, తాడిపనసారెడ్డి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పూలే గారి స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగుదామని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు.

యువతరం న్యూస్
The Voice of youth
ఆదివారం 12-04-2026

# 111 మంది రైతులకు డీ-నోటిఫై పత్రాలు కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ






**దీర్ఘకాల భూ సమస్యలకు పరిష్కారం**
**నంద్యాలలో ప్రత్యేక డ్రైవ్ ఫలితం**
**చుక్కల, 22ఏ భూముల సమస్యలకు క్లియర్ గ్రీన్ సిగ్నల్**
**'మీ భూమి మీ హక్కు'**
**లక్ష్యంతో ముందుకు జిల్లా యంత్రాంగం**
**ప్రతి 15 రోజులకు భూ సమస్యల పరిష్కారం కలెక్టర్ హామీ**
**పారదర్శకంగా డీ-నోటిఫికేషన్ ప్రక్రియ**
**రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం**
**జిల్లా పరిపాలనకు ప్రజల ప్రశంసలు**

**నంద్యాల ప్రతినిధి ఏప్రిల్ 11 యువతరం న్యూస్ :** జిల్లాలో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చుక్కల భూములు, 22ఏ-1 నిషేధిత జాబితా భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తూ 111 మంది రైతులకు డీ-నోటిఫికేషన్ క్లియరెన్స్ పత్రాలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు ఈ పత్రాలను పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓలు, మండల తాసిల్దార్ లు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చుక్కల భూములు, 22 ఏ1 భూములు నిషేధిత జాబితాలో వుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి 111 మంది రైతులకు డీనోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలు అందజేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి సుమారు 400 మంది ప్రజలు హాజరవుతుండగా, అందులో 90 శాతం సమస్యలు భూములకు సంబంధించినవేనని తెలిపారు. ముఖ్యంగా ఆన్‌లైన్ రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోవడం, తప్పుగా ఇతరుల పేర్లు నమోదు కావడం వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. తహసీల్దార్‌లు రికార్డింగ్ అధికారులుగా మాత్రమే వ్యవహరిస్తారని, భూమి యాజమాన్యాన్ని నిర్ణయించే అధికారం వారికి లేదని స్పష్టం చేశారు. నమోదైన డాక్యుమెంట్లు, భూమిపై ఉన్న అనుభవం (పొజెషన్) ఆధారంగా నిజమైన హక్కుదారుల పేర్లను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయడం వారి బాధ్యత అని వివరించారు. జిల్లాలో భూవివాదాలకు ప్రధాన కారణాలు కుటుంబ తగాదాలు, ప్రభుత్వ భూములపై అక్రమ క్రయవిక్రయాలు అని కలెక్టర్ పేర్కొన్నారు. అసైన్డ్ భూములను అక్రమంగా కొనుగోలు చేయడం, అమ్మడం వంటి చర్యలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, ఇప్పటికే బనగానపల్లిలో జరిగిన ఇలాంటి అక్రమ విక్రయాలను రద్దు చేసినట్లు తెలిపారు. వాగులు, వంకలు, చెరువులు వంటి ప్రకృతి వనరులు సామాజిక ఆస్తి అని, వాటిని ఆక్రమించకుండా సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు మంచి వనరులు అందించాలంటే ఇవి రక్షించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రెవెన్యూ నిర్ణయాలపై అసంతృప్తి ఉన్న వారు తహసీల్దార్ స్థాయి తర్వాత ఆర్డీవోకు అప్పీల్ చేసుకోవచ్చని, అనంతరం జాయింట్ కలెక్టర్ వద్ద రివిజన్ పిటిషన్ వేయవచ్చని, చివరికి హైకోర్టును ఆశ్రయించే అవకాశమూ ఉందని తెలిపారు. చుక్కల భూముల సమస్యకు చారిత్రక నేపథ్యం బ్రిటీష్ కాలంలో సర్వే సమయంలో పట్టాదారు వివరాలు లేని భూములకు 'చుక్కలు' గుర్తులు పెట్టడం వల్ల ఈ సమస్యలు ఉత్పన్నమయ్యాయని కలెక్టర్ వివరించారు. ఈ భూములను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం 2017లో డాటెడ్ ల్యాండ్స్ రెగ్యులరైజేషన్ చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం 2005కు ముందు నుంచి సాగులో ఉన్న లేదా అధీనంలో ఉన్న భూములను గుర్తించి అర్హులకు పట్టాదారు హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తోందని వివరించారు.

**పెండింగ్ కేసులకు వేగవంత పరిష్కారం**

జిల్లాలో సుమారు 150 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, అందులో 111 కేసులను పరిశీలించి ఆమోదించినట్లు తెలిపారు. మరో 280 ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఒకే సర్వే నంబరులో ఉన్న భూములను సబ్‌డివిజన్ చేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. మ్యుటేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తూ వీఆర్వో లాగిన్‌లో అప్లోడ్ అయిన దరఖాస్తులను తహసీల్దార్ స్థాయిలో త్వరితంగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 29 వేల ఎకరాలకు సంబంధించిన 26 వేల మంది పట్టాదారుల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పెండింగ్ కేసులను క్లియర్ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. కొన్ని దరఖాస్తులు వాగు పోరంబోకు భూములు ఆక్రమించడం, కోర్టు వివాదాలు ఉండడం వంటి కారణాలతో తిరస్కరించినట్లు చెప్పారు.

**పారదర్శకత అవినీతి నిరోధం**

డీ-నోటిఫికేషన్ ప్రక్రియలో ఎవరైనా డబ్బులు అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించిన తర్వాతే ఆదేశాలు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు.

**రైతుల సంతృప్తి**

ఒక రైతు తన 49 ఎకరాల భూమి సమస్యను కేవలం 6 నెలల్లో పరిష్కరించుకున్నట్లు పేర్కొంటూ, సాధారణంగా సంవత్సరాలు పట్టే సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

**భవిష్యత్ లక్ష్యాలు**

మిగిలిన కేసులను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఖరీఫ్ సీజన్ నాటికి రైతులు తమ భూములపై పూర్తి హక్కులు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీ-సర్వే కార్యక్రమం ద్వారా ప్రతి రైతుకు "మీ భూమి -- మీ హక్కు" కింద స్పష్టమైన పత్రాలు అందజేయడం లక్ష్యమని పేర్కొన్నారు. పాస్ పుస్తకాలలో తప్పులు ఉంటే సవరణ మాడ్యూల్ ద్వారా సరిదిద్ది రైతులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 111 మంది రైతులకు కలెక్టర్ చేతుల మీదుగా డీ-నోటిఫై పత్రాలు అందచేశారు.

# బైకుల చోరీ కేసులో నిందితుడి అరెస్ట్




కోడుమూరు ఏప్రిల్ 11 యువతరం న్యూస్ : రాష్ట్రంలోని పలు జిల్లాలలో బైకుల దొంగతనం చేస్తూ ఉన్న ఒక నిందితుడిని కోడుమూరు పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డివై.స్వామి మరియు పోలీసులు అరెస్ట్ చేసినట్లు కోడుమూరు సిఐ తబ్రేజ్ తెలిపాడు. కోడుమూరు పట్టణంలోని స్థానిక కోట్ల సర్కిల్లో టిఫిన్ సెంటర్ దగ్గర ఏప్రిల్ ఏడవ తారీఖున ఓ బుల్లెట్ మోటార్ సైకిల్ ను దొంగతనం చేసినట్లు ఫిర్యాదు రాగా ఈ విషయం ఆధారంగా కోడుమూరు పోలీసులు విచారణ చేయగా కేసును చేదించారు. వివరాల్లోకి వెళితే కోడుమూరు పట్టణానికి చెందిన బండారు తేజ అనే యువకుడు వృత్తిరీత్యా కారు డ్రైవర్ గా కర్నూలులో పనిచేస్తున్నాడు. కానీ ఇటీవల కాలంలో తనకు వచ్చే జీతం సరిపోక బైక్ దొంగతనాలకు అలవాటుపడ్డాడు. నిందితుడు కోడుమూరు పట్టణం , అనంతపురం పట్టణం మరియు ప్రకాశం జిల్లాలోని మార్కాపురం, సంతమాగులూరు ప్రాంతాలలో మొత్తం ఏడు స్కూటర్లను చోరీ చేసి కోడుమూరు పట్టణంలోని వెంకటగిరి రోడ్డు నందు ఒక వెంచర్లో నిందితుడు పట్టుబడినట్టు కోడుమూరు సిఐ తబ్రేజ్ శనివారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించాడు. ఈ చోరీ కేసులో బండారు తేజ తో పాటు గుంతకల్ టౌన్ కు చెందిన పవన్ కూడా ఉన్నట్లు తెలిపారు. కానీ పవన్ ప్రస్తుతానికి పరారీలో ఉన్నాడని త్వరలో ఆయనను కూడా పట్టుకుంటామని సీఐ మీడియాకు తెలిపాడు. అనంతరం నిందితుడు బండారు తేజను రిమాండ్ కు పంపినట్టు తెలిపాడు. కేసును త్వరితగతిన చేదించిన ఎస్ఐ డివై. స్వామిని మరియు పోలీసులను సిఐ ఈ సందర్భంగా అభినందించాడు.

# పీడిత జనబాంధవుడు మహాత్మా జ్యోతిరావు పూలే




పీడిత జన ఉద్ధరణ కే నడుం కట్టిన సంఘసంస్కర్త అణగ దొక్కబడిన వర్గాల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు బలహీనవర్గాల చైతన్య దీప్తి మహిళా విద్య కై వెలి గెత్తిన అక్షర చైతన్య క్రాంతి శిఖరంభారత దేశ ప్ర ప్రథమ సామాజిక తత్వవేత్తఆధునిక యుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే/సమాజంలోసామాజిక చైతన్యం కోసం అవిరళ కృషి చేసిన మహోన్నతుడురచయితగా కత్తి కంటే కలం గొప్పదని నిరూపించిన అక్షర సూక్తి ప్రదాత/మహిళల విద్యా హక్కు కోసం మూఢనమ్మకాలు పోగొట్టడానికి బాల్యవివాహాలు అరికట్టడంలోనిరంతరం శ్రమించి సామాజిక చైతన్యం కోసం పరితపించిన మహాత్ముడుజ్యోతిరావు పూలే/స్త్రీ విద్య పట్ల వారి సమానత్వం కోసం దురాచారాలపై ఉద్యమం చేసిన సంఘసంస్కర/ఇల్లాలు చదువు ఇంటికి దీపం అని మహిళలకు విద్య వెలుగులు నింపిఅంటరానితనాన్ని నిర్మూలించడానికి నిరంతరం శ్రమించిన బహుముఖ ప్రజ్ఞాశాలి జ్యోతిరావు పూలే/అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల సాధనకు" సత్యశోధన సమాజ్ సంస్థ"ను స్థాపించి సర్వజనులఅభ్యున్నతికి సామాజిక సంస్కరణ కోసం ఉద్యమాన్ని నడిపిన అభ్యుదయ వాది జ్యోతిరావు పూలే/సామాజిక అసమానత లపై అలుపెరగని పోరాటం చేసిన ధీరుడు పూలే/మహిళాభ్యుదయానికి నిరంతరం కృషి చేసిన మహనీయుడు/సమానత్వం స్వేచ్ఛ ఐకమత్యం గల సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడు/1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సమాజాన్ని స్థాపించి అన్ని మతాలు అన్ని కులాల వారిని కలుపుకుని సామాజిక అసమానతలపై జీవితాంతం పోరాడిన పోరాట యోధుడు పూలే/సామాజిక ప్రజాస్వామ్యం సాధించడం భారతదేశానికి ముఖ్యమనేసందేశాన్ని అందించిన సాంఘిక సంస్కర్త జ్యోతిరావు పూలే/సమాజ మార్పుకు దీక్ష పూనిమహిళా విద్య కోసం పాఠశాలలు తెరిచిమహిళల ఎదుగుదలకు నిరంతరం కృషి చేసిన సామాజిక తత్వవేత్తవిద్యా దాత జ్యోతిరావు పూలే/నడక కవి , అక్షర ప్రవీణనల్లా నరసింహమూర్తి సీనియర్ తెలుగు లెక్చరర్ శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు

# మహాత్మ జ్యోతిరావు పూలే 199వ, జయంతి వేడుకలు




పెద్దకడబూరు ఏప్రిల్ 11 (యువతరం న్యూస్ ప్రతినిధి): మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో మంత్రాలయం, ఏఎంసీ వైస్, చేర్మెన్ బొగ్గుల, తిక్కన్న కార్తికేయ అలాగే ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎంపీ యువరాజ్ ఆధ్వర్యంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, భారతదేశంలో సామాజిక మార్పునకు పునాది వేసిన మహానుభావుడు, ఆయన కృషి వల్లనే మహిళల విద్య దళితుల హక్కులు సమానత్వ భావన బలపడిందని అన్నారు. పూలే 199వ జయంతిని పురస్కరించుకొని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అలాగే ఎమ్మార్పీఎస్ నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.రామన్న, జె.హనుమంతు.ఆధ్వర్యంలో ఉపాధి కూలీలతో కలిసి కూలి పని చేసే ప్రదేశంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళా విద్యకు శ్రీకారం చుట్టి, తన జీవిత భాగస్వామి సావిత్రిబాయి పూలే,గారితో కలిసి దేశంలోనే తొలి బాలికల పాఠశాలలను ప్రారంభించడం ఆయన గొప్ప దూరదృష్టికి నిదర్శనమని, సమాజంలో ఉన్న కుల వివక్షను నిర్మూలించడానికి ఆయన స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ద్వారా సమానత్వం, న్యాయం కోసం విశేష కృషి చేశారు.పేదలు, దళితులు, మహిళల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి. ఆయన రచించిన గులాం గిరి,వంటి గ్రంథాలు సామాజిక చైతన్యానికి దారితీశాయని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ మహాత్మ పూలే గారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిస్తున్నాము. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా మాత్రమే నిజమైన నివాళి అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంచోది నాగరాజు జగతప్ప గారి దేవసహాయం మంచోది రాజకుమార్ బొగ్గుల రాజు మంచోది దావీదు చిన్న తుంబలం తిక్కన్న కరువ బజారి మరియు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



నాగర్కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 11యువతరం న్యూస్ : మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రమైన లింగాలలోని గ్రామ సచివాలయంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో సేవలు చేసి వారిలో ధైర్యాన్ని నిలిపి ఆత్మగౌరవంతో బ్రతికే మార్గాన్ని చూపిన మహనీయుడని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, ఉప సర్పంచ్ నాయకపు వీరాస్వామి, మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, వార్డు సభ్యులు ఎల్లేష్, గుత్తి వెంకటయ్య, నేనావత్ వెంకటేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెంచేటి శివ, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బాలస్వామి, సామాజిక కార్యకర్త బాలాజీ, పరమేష్,పోల శ్రీను, ఆంజనేయులు,శ్రీశైలం, రవి, జయరాం,బైండ్ల నగేష్,నందిని తదితరులు పాల్గొన్నారు.


# క్రిష్టిపాడు గ్రామ పరిసరాల్లో జూద స్థావరంపై దాడి



పెద్దవడుగూరు ఏప్రిల్ 11 యువతరం న్యూస్: మండలంలోని క్రిష్టిపాడు గ్రామ పరిసర పొలాల్లో జూదం (పేకాట) ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పెద్దవడగూరు ఎస్సై ఆంజనేయులు తమ సిబ్బందితో కలసి శనివారం సాయంత్రం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 09 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రూ.21,330 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో జూదం వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

**ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు**



అమలాపురం ప్రతినిధి ఏప్రిల్ 11 యువతరం న్యూస్:అణగారిన వర్గాల విద్యా సాధికారత, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీశాలి మహాత్మా జ్యోతిరావు పూలే అని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు కొనియాడారు. శనివారం అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూలే200 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల అర్పించారు మహిళల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పూలే కృషి చేశారని మహిళల గౌరవం స్వాతంత్రం కోసం. జీవితాంతం కృషి చేసిన మహనీయుడు పూలే అని ఆయన నివాళులర్పించారు. టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు పూలేచేసిన సమాజ సేవలను ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# విజయనగరం కేజీబీవీలో ప్రవేశాలుకు గడువు పొడిగింపు



విజయనగరం ప్రతినిది ఏప్రిల్ 11 యువతరం న్యూస్ : విజయనగరం జిల్లాలోని కేజీబీవీలో 2026-27 ఏడాదికి 6, 7, 8, 9, 10వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాల దరఖాస్తులను ఈనెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు డీఈఓ మాణిక్యం నాయుడు తెలిపారు. రేపటితో ప్రవేశాల దరఖాస్తుల ప్రక్రియ ముగిసినప్పటికీ, విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు మరోసారి గడువు పొడిగించినట్లు వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బాలికలు దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం పేర్కొన్నారు.

యువతరం న్యూస్
The Voice of youth
ఆదివారం 12-04-2026

## నీళ్లు తక్కువగా తాగుతున్నారా అయితే, పెను ప్రమాదంలో పడుతున్నట్లే పెద్ద సమస్యే ఉందిగా


ప్రస్తుత కాలంలో ప్రపంచ వ్యాప్తంగా కిడ్నీ వ్యాధులు.. ముఖ్యంగా కిడ్నీల్లో రాళ్ల సమస్య వేగంగా పెరుగుతోంది. శరీరంలో నీరు లేకపోవటం అంటే డీహైడ్రేషన్.. దీనికి ప్రధాన కారణమని నిపుణులు భావిస్తున్నారు. శరీరానికి కావలసినంత నీరు అందనప్పుడు, అది అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది.. వాటిలో ముఖ్యమైనది కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం. కిడ్నీ స్టోన్స్ అనేవి కిడ్నీ లోపల ఏర్పడే ఖనిజాలు, లవణాలతో కూడిన గట్టి నిక్షేపాలు. ఉప్పు ఘన పొరలుగా ఇవి మూత్రపిండాలలో పేరుకుపోతాయి. మూత్రంలో అధిక స్థాయిలో కాల్షియం, యూరిక్ యాసిడ్ లేదా ఇతర రసాయనాలు స్ఫటికాలుగా మారినప్పుడు కిడ్నీ స్టోన్ ఏర్పడుతుంది. ఇవి చిన్న ఇసుక రేణువుల మాదిరి నుంచి చిన్న నిమ్మకాయ సైజు పరిమాణం పెరిగే అవకాశం ఉంది.. మూత్రంలో ఖనిజాల సాంద్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఈ సమస్య ప్రారంభమవుతుంది. ఈ స్థితిలో, కాల్షియం, ఆక్సలేట్, యూరిక్ యాసిడ్ వంటి ఖనిజాలు ఘన రూపాన్ని తీసుకోవడం ప్రారంభిస్తాయి.. నీటి కొరత కారణంగా అవి మూత్రపిండాల్లో రాళ్లుగా మారుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుత కాలంలో ప్రపంచ వ్యాప్తంగా కిడ్నీ వ్యాధులు.. ముఖ్యంగా కిడ్నీల్లో రాళ్ల సమస్య వేగంగా పెరుగుతోంది. శరీరంలో నీరు లేకపోవటం అంటే డీహైడ్రేషన్.. దీనికి ప్రధాన కారణమని నిపుణులు భావిస్తున్నారు. శరీరానికి కావలసినంత నీరు అందనప్పుడు, అది అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది.. వాటిలో ముఖ్యమైనది కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం. కిడ్నీ స్టోన్స్ అనేవి కిడ్నీ లోపల ఏర్పడే ఖనిజాలు, లవణాలతో కూడిన గట్టి నిక్షేపాలు. ఉప్పు ఘన పొరలుగా ఇవి మూత్రపిండాలలో పేరుకుపోతాయి. మూత్రంలో అధిక స్థాయిలో కాల్షియం, యూరిక్ యాసిడ్ లేదా ఇతర రసాయనాలు స్ఫటికాలుగా మారినప్పుడు కిడ్నీ స్టోన్ ఏర్పడుతుంది. ఇవి చిన్న ఇసుక రేణువుల మాదిరి నుంచి చిన్న నిమ్మకాయ సైజు పరిమాణం పెరిగే అవకాశం ఉంది.. మూత్రంలో ఖనిజాల సాంద్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఈ సమస్య ప్రారంభమవుతుంది. ఈ స్థితిలో, కాల్షియం, ఆక్సలేట్, యూరిక్ యాసిడ్ వంటి ఖనిజాలు ఘన రూపాన్ని తీసుకోవడం ప్రారంభిస్తాయి.. నీటి కొరత కారణంగా అవి మూత్రపిండాల్లో రాళ్లుగా మారుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**1 / 5**

తక్కువ నీరు తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల ప్రమాదం ఎలా పెరుగుతుంది?: యూరాలజీ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. శరీరంలో నీటి కొరత ఉన్నప్పుడు, మూత్రం పరిమాణం తగ్గిపోతుంది. శరీరంలో మూత్రం ఎక్కువ కేంద్రీకృతమై ఉంటుంది. ఈ సాంద్రీకృత మూత్రంలో కాల్షియం, ఆక్సలేట్, యూరిక్ యాసిడ్ వంటి ఖనిజాలు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటానికి కారణమవుతాయి.

తక్కువ నీరు తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల ప్రమాదం ఎలా పెరుగుతుంది?: యూరాలజీ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. శరీరంలో నీటి కొరత ఉన్నప్పుడు, మూత్రం పరిమాణం తగ్గిపోతుంది. శరీరంలో మూత్రం ఎక్కువ కేంద్రీకృతమై ఉంటుంది. ఈ సాంద్రీకృత మూత్రంలో కాల్షియం, ఆక్సలేట్, యూరిక్ యాసిడ్ వంటి ఖనిజాలు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటానికి కారణమవుతాయి.

**2 / 5**

సకాలంలో జాగ్రత్తలు తీసుకోకపోతే, ఈ చిన్న స్ఫటికాలు పెద్ద రాళ్లుగా మారుతాయి. ఇది నొప్పి, ఇతర సమస్యలను కలిగిస్తుంది. నిర్జలీకరణం కారణంగా మూత్రం ఎక్కువ సేపు అలానే ఉంటుంది.. దీని కారణంగా స్ఫటికీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది. కిడ్నీలో రాయి ఏర్పడే అవకాశాలు ఎక్కువగా పెరుగుతాయి. దీని కారణంగా, శరీరంలో నొప్పి, మూత్రంలో రక్తం, తరచుగా మూత్రవిసర్జన లాంటి సమస్యలు ఎదురవుతాయి..


సకాలంలో జాగ్రత్తలు తీసుకోకపోతే, ఈ చిన్న స్ఫటికాలు పెద్ద రాళ్లుగా మారుతాయి. ఇది నొప్పి, ఇతర సమస్యలను కలిగిస్తుంది. నిర్జలీకరణం కారణంగా మూత్రం ఎక్కువ సేపు అలానే ఉంటుంది.. దీని కారణంగా స్ఫటికీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది. కిడ్నీలో రాయి ఏర్పడే అవకాశాలు ఎక్కువగా పెరుగుతాయి. దీని కారణంగా, శరీరంలో నొప్పి, మూత్రంలో రక్తం, తరచుగా మూత్రవిసర్జన లాంటి సమస్యలు ఎదురవుతాయి..

**3 / 5**

నీళ్లు తాగడం ద్వారా కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా ఎలా నివారించవచ్చు?..: మీరు తగినంత నీరు త్రాగితే, అది మూత్రంలో ఉండే ఖనిజాలు, లవణాలను పలుచన చేస్తుంది. తద్వారా మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశాలను తగ్గిస్తుంది. అందువల్ల, రోజంతా, ముఖ్యంగా వేసవిలో లేదా శారీరక శ్రమ తర్వాత తగిన మొత్తంలో నీరు త్రాగటం చాలా ముఖ్యం. రోజంతా శరీరానికి కనీసం 8-10 గ్లాసుల నీరు అవసరమని నిపుణులు చెబుతున్నారు. తగినంత మొత్తంలో నీరు త్రాగడం వల్ల మూత్రం పలచబరుస్తుంది.. కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశాలు బాగా తగ్గుతాయి.నీళ్లు తాగడం ద్వారా కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా ఎలా నివారించవచ్చు?..: మీరు తగినంత నీరు త్రాగితే, అది మూత్రంలో ఉండే ఖనిజాలు, లవణాలను పలుచన చేస్తుంది. తద్వారా మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశాలను తగ్గిస్తుంది. అందువల్ల, రోజంతా, ముఖ్యంగా వేసవిలో లేదా శారీరక శ్రమ తర్వాత తగిన మొత్తంలో నీరు త్రాగటం చాలా ముఖ్యం. రోజంతా శరీరానికి కనీసం 8-10 గ్లాసుల నీరు అవసరమని నిపుణులు చెబుతున్నారు. తగినంత మొత్తంలో నీరు త్రాగడం వల్ల మూత్రం పలచబరుస్తుంది.. కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశాలు బాగా తగ్గుతాయి.

**4 / 5** మూత్రపిండాల్లో రాళ్లకు చికిత్స ఏమిటి?: మూత్రపిండాల్లో రాళ్ల చికిత్స.. రాయి పరిమాణం, రకాన్ని బట్టి ఉంటుంది. ఎలాంటి శస్త్రచికిత్స లేకుండానే సహజంగా మూత్రం నుంచి చిన్న రాళ్లను బయటకు పంపవచ్చు. దీని కోసం ఎక్కువ నీరు త్రాగాలని సలహా ఇస్తారు. అయితే, పెద్ద రాళ్ల కోసం, ఎక్స్ట్రాకార్పోరియల్ షాక్ వేవ్ లిథోట్రిప్సీ, యూరిటెరోస్కోపీ, పెర్క్యుటేనియస్ నెఫ్రోలిథోటోమీ వంటి ప్రక్రియలు చేస్తారు.. మీకు కూడా కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడుతుంటే.. వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందండి..మూత్రపిండాల్లో రాళ్లకు చికిత్స ఏమిటి?: మూత్రపిండాల్లో రాళ్ల చికిత్స.. రాయి పరిమాణం, రకాన్ని బట్టి ఉంటుంది. ఎలాంటి శస్త్రచికిత్స లేకుండానే సహజంగా మూత్రం నుంచి చిన్న రాళ్లను బయటకు పంపవచ్చు. దీని కోసం ఎక్కువ నీరు త్రాగాలని సలహా ఇస్తారు. అయితే, పెద్ద రాళ్ల కోసం, ఎక్స్ట్రాకార్పోరియల్ షాక్ వేవ్ లిథోట్రిప్సీ యూరిటెరోస్కోపీ, పెర్క్యుటేనియస్ నెఫ్రోలిథోటోమీ వంటి ప్రక్రియలు చేస్తారు.. మీకు కూడా కిడ్నీల్లో రాళ్ల సమస్యతో బాధపడుతుంటే.. వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందండి.

## ఐదు రోజులుగా పరారీలోనే యూట్యూబర్ హర్షసాయి ఎక్కడ వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు



యూట్యూబర్ హర్షసాయి ఎక్కడ..? పోలీసుల కళ్లుగప్పి ఎక్కడికి వెళ్లాడు.. కేసు ఎందుకు డిలే అవుతోంది..? అనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.. ఇప్పటికే హర్షసాయిపై నార్సింగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటినుంచి.. అంటే ఐదురోజులుగా యూట్యూబర్ హర్షసాయి పరారీలోనే ఉన్నాడు.. హర్షసాయి కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది.. అయితే.. తనపై రేప్ కేసు ఫైలయినప్పటి నుంచి హర్షసాయి అజ్ఞాతంలోకి వెళ్లాడు. ఫోన్ స్విచ్చాఫ్ చేశాడు. కానీ పోస్టులు, ఆడియో లీకులతో సోషల్ మీడియాలో తన ఉనికి చాటుకుంటున్నాడు. అయితే ఈ మధ్య ఆడియో క్లిప్స్ కూడా విడుదల చేస్తున్నాడు హర్షసాయి. స్టోరీ డిస్కషన్ కోసమని ఇంటికి పిలిచి.. మత్తు మందు కలిపిన డ్రింక్ ఇచ్చి..అఘాయిత్యం చేశాడని..వీడియో రికార్డ్ చేసి బ్లాక్‌మెయిలింగ్ చేస్తున్నాడనేది బాధితురాలి కంప్లేంట్. కానీ నిరాధర ఆరోపణలని.. డబ్బు కోసమే ఇదంతా చేస్తున్నారని ట్వీట్‌తో ఆరోపించి .. అడ్వోకేట్‌ను రంగంలోకి దింపాడు హర్షసాయి.మరోవైపు హర్షసాయి ఇల్లీగల్ యాక్టివిటీస్‌కు సంబంధించిన ఆడియోను రిలీజ్ చేశారు.

## ఇక రయ్యిమంటూ దూసుకెళ్లొచ్చు ఆ ప్రాంతంలో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు



హైదరాబాద్ శివారుల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ప్రాంతాల్లో పటాన్‌చెరు-సంగారెడ్డి కారిడార్ ఒకటి. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ జహీరాబాద్ వరకు విస్తరిస్తోంది. ఇదే నేపథ్యంలో ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్య తీవ్ర స్థాయిలో ఉంటుంది. మియాపూర్ నుంచి పటాన్ చెరు వరకు పెద్దపెద్దగా షాపింగ్ మాల్స్ అందుబాటులోకి రావడంతో పాటు ఐటీ కారిడార్‌కు లింక్ ఉండడంతో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. అయితే మరికొన్ని రోజుల్లో ఈ సమస్యకు ఫుల్ స్టాప్ పడనుంది.సంగారెడ్డి- మియాపూర్ రోడ్డుపై వెళ్లే వారి ట్రాఫిక్ కష్టాలు అన్ని ఇన్ని కావు%ొ%రోజు, రోజుకు రద్దీ పెరిగిపోవడంతో గంటల తరపడి వేచి ఉండాల్సిన పరిస్థితి..ఒక రకంగా చెప్పాలంటే ఈ రోడ్డు పై ప్రయాణం అంటేనే వాహనదారులు వణికిపోయే పరిస్థితి. అందుకే అధికారులు ఈ ట్రాఫిక్ కష్టాలు పోయే విధంగా ప్రణాళికలు రూపొందించారు..సంగారెడ్డి కూడలి (పోత్రెడ్డిపల్లి చౌరస్తా) వరకు ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉన్న రోడ్డును ఆరు వరుసలుగా 60 మీటర్లకు విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయి.31 కి.మీ పొడవు ఉన్న ఈ రోడ్డు విస్తరణకు రూ.1,400 కోట్ల వ్యయం అవుతోంది. ఇందులో రోడ్డునిర్మాణ పనులకు రూ.వేయి కోట్లు, భూసేకరణ పరిహారానికి రూ.400 కోట్లు ఖర్చు కానుంది. ఈ మార్గంలోనే ఉన్న కూకట్‌పల్లి వద్ద అత్యంత రద్దీ ట్రాఫిక్ వాహనదారులను బెంబేలెత్తిస్తోంది. మెట్రోరైలు ప్రాజెక్టులో భాగంగా జీహెచ్ఎంసీ ఇప్పటికే మియాపూర్ వరకు రోడ్డును విస్తరించింది. అక్కడి నుంచి రోడ్డు విస్తరణ బాధ్యతను జాతీయ రహదారుల విభాగం తీసుకుంది. ఈ రోడ్డు 60 మీటర్లకు వెడల్పు కానుంది. ప్రధాన క్యారేజ్ వే, దాని పక్కన సర్వీస్ రోడ్లు కలిపి 200 అడుగుల విశాలంతో రోడ్డు ఏర్పడుతుంది.నగరంలో విశాలంగా ఉన్న ప్రధాన రోడ్డు ఇదే కానుంది. మరోవైపు ఈ రహదారిలో వాహనాలకు క్రాసింగ్ రోడ్లతో ఇబ్బంది లేకుండా అవసరమైన చోట్ల ఫ్లైఓవర్లను నిర్మించనున్నారు. బీహెచ్ఈఎల్‌తో పాటు పటాన్‌చెరు, ఇస్నాపూర్, ముత్తంగి, రుద్రారం, కంది ప్రాంతాల్లో ఫ్లైఓవర్లను నిర్మించనున్నారు. ఈ రోడ్డును రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నగరంలో ప్రస్తుతం రోడ్డు విస్తరణకు వీలుగా 60 మీటర్ల స్థలం అందుబాటులో ఉండగా. కొన్ని ప్రాంతాల్లో తప్ప పెద్దగా నిర్మాణాలు అడ్డుగా లేవు. బీహెచ్ఈఎల్ దాటిన తర్వాత చాలా ప్రాంతాల్లో నిర్మాణాలను తొలగించాల్సి ఉంది. ఇలా ఈ రోడ్డు పూర్తి అయితే ముంబయి,షిర్డీ, షోలాపూర్, గుల్బార్గా, మహారాష్ట్ర, కర్ణాటక వెళ్లే వారికి ట్రాఫిక్ ఇబ్బందులు తీరనున్నాయి.


## భాగ్యనగర వాసులకు గుడ్‌న్యూస్ కేబీఆర్ పార్క్ చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్




కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు కీలక నిర్ణయం తీసుకుంది రేవంత్ సర్కార్. కేబీఆర్ పార్క్ చుట్టూ ఆరు జంక్షన్ల అభివృద్ధికి ఆమోదం తెలిపింది. రెండు విడతల్లో 826 కోట్ల రూపాయలతో 6 జంక్షన్ల అభివృద్ధికి ప్లాన్ సిద్ధం చేసింది.హైదరాబాద్ నడిబొడ్డులోని జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉన్న కేబీఆర్ పార్క్ చుట్టూ నిత్యం రద్దీ ఉంటుంది. ప్రత్యేకించి సాఫ్ట్‌వేర్ కంపెనీలు పెద్ద సంఖ్యలో ఉన్న మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, గచ్చిబౌలి వంటి ప్రాంతాలకు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. దీంతో ట్రాఫిక్ ఓరేంజ్‌లో ఉంటుంది. ఇక ఆ ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ఆరు జంక్షన్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టుంది రేవంత్ ప్రభుత్వం.ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని కేబీఆర్ పార్క్ చుట్టూ.. ఆరు జంక్షన్ల అభివృద్ధికి 826 కోట్ల రూపాయలతో ప్లాన్ సిద్ధం చేసింది ప్రభుత్వం. ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా.. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌కు ఆమోదం తెలిపింది. రెండు విడతల్లో పనులు పూర్తయ్యేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. అంతేకాదు ఆధునాతన టెక్నాలజీతో ఆరు జంక్షన్ల నిర్మాణానికి పూనుకుంది. రోడ్ నంబర్ 45 నుంచి కేబీఆర్ పార్క్, యూసఫ్‌గూడ వైపు %ు% ఆకారంలో అండర్‌పాస్ నిర్మించనున్నారు. అలాగే కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్ జంక్షన్ నుంచి రోడ్ నంబర్ 36 వైపు నాలుగు లేన్ల ఫ్లైవోవర్ రానుంది.ఇటు యూసఫ్‌గూడ నుంచి రోడ్ నంబర్ 45 వైపు రెండు లేన్ల ఫ్లైవోవర్ ఏర్పాటుకానుంది. అలాగే జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి క్యాన్సర్ హాస్పిటల్ వైపు మరో రెండు లేన్ల అండర్‌పాస్ నిర్మించనున్నారు. ఇటు కేబీఆర్ ఎంట్రన్స్ జంక్షన్ నుంచి పంజాగుట్ట దిశగా మూడు లేన్ల అండర్‌పాస్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అటు ఫిల్మ్‌నగర్ జంక్షన్ నుంచి జూబ్లీ చెక్‌పోస్టు దిశగా రెండు లేన్ల అండర్‌పాస్ రానుంది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి రోడ్ నంబర్ 45 దిశగా రెండు లేన్ల ఫ్లైవోవర్ ఏర్పాటు కానుంది. జీహెచ్ఎంసీ ప్రతిపాదనలకు ఓకే చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నిధులు విడుదల చేయనుంది. ఆ వెంటనే పనులు ప్రారంభంకానున్నాయి.

## మరోసారి నల్లగొండ నుంచే ఉద్యమానికి సిద్ధమవుతున్న గులాబీ దళం కారుపార్టీ కొత్త వ్యూహం ఏంటి

తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తున్నా.. ఎన్నికల నాటి వేడి ఇంకా రాజుకుంటూనే ఉంది. పాలక ప్రతిపక్షాలు తగ్గేదేలె అంటున్నాయి. ఇలాంటి సందర్భంతో అత్యంత కీలకమైన స్థానిక ఎన్నికలు రాబోతుండటంతో.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పక్కా వ్యూహం సిద్ధం చేస్తోందట. ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు సన్నద్ధమవుతోంది. తనను పడగొట్టి.. కాంగ్రెస్ ఖిల్లా కట్టుకున్న ఆ జిల్లా నుంచే.. దాన్ని అమలు చేయబోతోందట..!రేవంత్ సర్కార్ వైఫల్యాలపై భారత రాష్ట్ర సమితి పోరాటానికి సిద్ధమవుతోంది. ప్రజావ్యతిరేక విధానాలతో పాటు మంత్రుల వ్యవహార శైలి, అవినీతి, అరాచకాలు, అవినీతిని ఎండగట్టే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఇప్పటి నుండే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు %దీ=ా% ప్లాన్ చేస్తోందట. కదనరంగంలో దిగేందుకు అధినేతలు కేసీఆర్, కేటీఆర్ రెఢీ అవుతున్నారట. నియోజక వర్గాల పర్యటనకు సిద్ధమవుతున్నారట. ఇందుకు మరోసారి నల్లగొండ నుంచే ఉద్యమానికి బీఆర్ఎస్ సిద్ధమవుతోందన్న టాక్ వినిపిస్తోంది.రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ల మధ్య వార్ నడుస్తోంది. రైతుబంధు, హైడ్రా వంటి కీలకమైన అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నేతలు ముప్పేట దాడి చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరానికి సిద్ధమవుతోంది. ఇందుకు నల్లగొండ నుంచి శ్రీకారం చుట్టాలని బీఆర్ఎస్ భావిస్తోందట.రాష్ట్రంలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తవుతున్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ ఎదురుదాడికి సిద్ధమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లో ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ భావించారు. ఈ తొమ్మిది నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టేందుకు బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందిస్తోందట. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రా వివాదాస్పదమవుతోంది. ఇప్పటికే హైడ్రా పై బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్ రెడ్డిలు ప్రభుత్వంపై విరుచుకు పడుతున్నారు. హైదరాబాద్ జంట నగరాల పరిధిలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా హైడ్రాను అమలు చేసే అవకాశం ఉందంటూ బీఆర్ఎస్ ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తోంది. హైడ్రాను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజా వ్యతిరేకతను పార్టీకి అనుకూలంగా మలుచుకోవాలని బీఆర్ఎస్ భావిస్తోందట.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ వైఫల్యాలు, మంత్రుల వ్యవహార శైలి, అవినీతి, అరాచకాలు, ప్రజల్లో వ్యతిరేకతపై పోరాటాలతోపాటు బీఆర్ఎస్ కేడర్‌లో జోష్ నింపే దిశగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ దిశానిర్ధేశం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నివాసంలో జరిగిన ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశం జరిగింది. త్వరలో క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని బీఆర్ఎస్ భావిస్తోంది. అన్ని జిల్లాల నుంచి మంత్రుల అవినీతి, అరాచకాల వివరాలను సేకరిస్తోంది. అధికార దర్పం, అహంకారంతో మంత్రులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నట్లు బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలపై త్వరలోనే జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో పర్యటించి ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ యోచిస్తుందట.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని భావిస్తున్నా.. బీఆర్ఎస్.. నల్లగొండ నుంచి సమర శంఖం పూరించాలని భావిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నల్గొండ జిల్లాలో మళ్లీ ఫ్లోరోసిస్ భూతం తెరపైకి వచ్చిందన్న విషయాన్ని ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని గులాబీ పెద్దలు క్యాడర్ కు సూచిస్తున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్ని అంశాల్లో అడ్డగోలుగా వ్యవహరిస్తుండటంతో వారిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని బీఆర్ఎస్ భావిస్తోంది. కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ప్రభుత్వంపై సమరానికి శ్రీకారం చుట్టాలని గులాబీ అధినేత భావిస్తున్నారట. నియోజకవర్గం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నల్లగొండ నుండి గులాబీ అధినేత కేసీఆర్ కానీ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టాలని జిల్లా నేతలు కోరుతున్నారు.ప్రభుత్వంపై యుద్ధం చేస్తూనే మరోవైపు పార్టీ బలోపేతంపై దృష్టి సారించింది. జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 11 నుండి కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉమ్మడి జిల్లాలో ఒంటరి పోరు సాగిస్తున్న మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి మద్దతుగా పార్టీని బలోపేతం చేయాలని నిర్ణయించారు. పార్టీ క్యాడర్‌కు భరోసానిస్తూ మరింత బలోపేతం చేసేలా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించింది. రానున్న కాలంలో ప్రభుత్వంపై ప్రజల్లో మరింత వ్యతిరేకత రావడం ఖాయమని, అందుకు అనుగుణంగా పార్టీ కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని బీఆర్ఎస్ భావిస్తోందట.



## చేపలు తినడం వల్ల 5 అద్భుతమైన ప్రయోజనాలు అవేంటో తెలిస్తే

ప్రపంచంలోని అత్యంత ఆరోగ్యకరమైన ఆహారాలలో చేపలు ఒకటి. ఇందులో అనేక పోషకాలు కూడా ఉన్నాయి. నాణ్యమైన ప్రొటీన్‌తో పాటు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్-డి, విటమిన్-బి2, ఐరన్, జింక్, అయోడిన్, మెగ్నీషియం, పొటాషియం వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు ఇందులో ఉంటాయి. చేపలను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అదే సమయంలో డిప్రెషన్, టైప్-1 మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది.అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం.. చేపలను వారానికి కనీసం రెండుసార్లు తీసుకోవాలి. అందుకే చేపలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.



### 1. మెదడుకు మేలు చేస్తుంది

పరిశోధన ప్రకారం.. చేపలలో మెదడుకు మేలు చేసే ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు ఉన్నాయి. అలాగే, మానవ మెదడులో కనిపించే మెమ్బ్రేన్ %అ-3 ఫీూా%లకు చేపలు చాలా ఎంతో మేలు చేస్తాయి. అంతే కాకుండా వృద్ధులలో డిమెన్షియా వంటి మతిమరుపును కూడా చేపలు నివారిస్తాయి. గర్భధారణ సమయంలో చేపలు తినడం మంచిదని, ఎందుకంటే పిల్లల మెదడు అభివృద్ధి చెందుతుందని కూడా ఒక అధ్యయనంలో తేలింది.

### 2. ఒత్తిడిని కలిగిస్తుంది

చేపలు తినడం వల్ల శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. రోజూ చేపలను తినే వ్యక్తులు ఎలాంటి మానసిక ఆరోగ్య సంబంధిత వ్యాధుల బారిన పడరని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాకుండా, చేపలు ఒత్తిడి, ఆందోళన, టెన్షన్‌ను కూడా తగ్గిస్తాయి.

### 3. గుండె సంబంధిత వ్యాధులకు..

హృద్రోగులకు కూడా చేప చాలా మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండెకు బలం చేకూరుస్తాయి. ఒమేగా-3 ట్రైగ్లిజరైడ్స్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

### 4. ఆస్తమా నివారణ

చేపలలో %చీ%-3 ఆయిల్ ఉందని, ఇది ఆస్తమా ప్రమాదాన్ని తగ్గిస్తుందని కూడా అధ్యయనాలు చెబుతున్నాయి. ఆస్తమాతో పాటు క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (%జ్రూాణ%), అతిసారం, చర్మ అలెర్జీల వంటి ఇన్ఫ్లమేటరీ ప్రేగు వ్యాధులకు చేపలు ప్రయోజనకరంగా ఉంటుంది.

### 5. కంటి చూపుకు మేలు చేస్తుంది

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. చేపలలో లభించే ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడతాయి. %ఔవఎవీణ% ప్రకారం.. కంటి రెటీనాకు రెండు రకాల ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అవసరం. ఇవి %ణనూా, జ్రూూా%. ఈ రెండు కొవ్వు ఆమ్లాలు సాల్మన్, ట్యూనా, ట్రౌట్ వంటి చేపలలో కనిపిస్తాయి.

# పవన్ ఉస్తాద్ భగత్ సింగ్ లో దశావతారం..?



పవన్ కల్యాణ్

పవన్ కళ్యాణ్ ఈ వారం 'హరి హర వీరమల్లు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. గత మూడు నాలుగు ఏళ్లుగా ఈ సినిమా గురించి చర్చ జరుగుతోంది. రెండేళ్ల క్రితం రావాల్సిన ఈ సినిమా పవన్ బిజీగా ఉండటం వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ సినిమా విడుదల కాబోతుంది. వీరమల్లు సినిమాతో పాటు సాహో దర్శకుడి దర్శకత్వంలో ఓజీ సినిమాను మొదలు పెట్టాడు. ఆ సినిమా షూటింగ్ పూర్తి అయింది. సెప్టెంబర్ నెలలో సినిమా విడుదల కాబోతున్న విషయం తెల్సిందే. ఆ రెండు సినిమాలతో పాటు చాలా కాలం క్రితమే హరీష్ శంకర్ దర్శకత్వంలో సినిమాను అనుకున్నారు. అప్పట్లో కొన్ని సీన్స్ చేశారు. కానీ పవన్ బిజీగా ఉండటంతో సినిమా క్యాన్సల్ అయిందనే వార్తలు వచ్చాయి.నిర్మాతలు ఇచ్చిన అడ్వాన్స్ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ ఆ సినిమాను పూర్తి చేయాలని నిర్ణయించుకున్నాడు. అందుకే ఇప్పటికే ఒక షెడ్యూల్ కోసం డేట్లు ఇచ్చాడు. ఉస్తాద్ భగత్ సింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో హీరోయిన్‌గా శ్రీలీల నటిస్తున్న విషయం తెల్సిందే. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో మరో హీరోయిన్‌గా రాశి ఖన్నా నటిస్తున్నట్లు సమాచారం అందుతోంది. రాశి ఖన్నాకు సంబంధించిన షూటింగ్ త్వరలో జరగబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఇక ఈ సినిమాలో కీలక పాత్ర కోసం ప్రముఖ తమిళ దర్శకుడు, నటుడు అయిన కేఎస్ రవికుమార్ ను సంప్రదించారనే వార్తలు వస్తున్నాయి.ఈమధ్య కాలంలో కేఎస్ రవికుమార్ దర్శకుడిగా కంటే నటుడిగా సినిమాలు ఎక్కువ చేస్తున్నాడు. గత ఏడాది ఈయన నటించిన ఆరు సినిమాలు వచ్చాయి. ఆ సినిమాల్లో ఈయన నటనకు మంచి మార్కులు పడ్డాయి. తనకే సాధ్యం అనిపించే విధంగా ఈయన కొన్ని పాత్రలను చేస్తున్నాడు. అందుకే ఈయనకు వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. ముందు ముందు కూడా మరిన్ని సినిమాలు చేసే ఉద్దేశంతో ఉన్నట్లు ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఈయన చెప్పుకొచ్చాడు. కేఎస్ రవికుమార్ తెలుగులో పలు సినిమాల్లో నటించినప్పటికీ ఈ సినిమా చాలా స్పెషల్ అన్నట్లుగా ఉండే అవకాశాలు ఉన్నాయి. పవన్ కళ్యాణ్ మూవీలో చిన్న పాత్ర అయినా పెద్ద గుర్తింపు లభిస్తుంది.దర్శకుడిగా దశావతారం వంటి పెద్ద సినిమాలను రూపొందించిన ఈ దర్శకుడు ఈ మధ్య కాలంలో దర్శకత్వంపై ఆసక్తి కనబర్చడం లేదు. 2019లో చివరి సారి కేఎస్ రవికుమార్ దర్శకుడిగా వచ్చాడు. అప్పటి నుంచి నటుడిగానే సినిమాలు చేస్తున్నాడు. విలన్ పాత్రలకు, సీరియస్ పాత్రలకు ఈ దశావతారం దర్శకుడు మోస్ట్ వాంటెడ్‌గా నిలుస్తున్నాడు. ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో ఈయన నటించడం వల్ల తెలుగు ప్రేక్షకుల్లోనే కాకుండా తమిళ ప్రేక్షకుల్లోనూ ఈ సినిమాపై ఆసక్తి, అంచనాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ నటుడి ఎంపిక గురించి దర్శకుడు హరీష్ శంకర్ నుంచి ఎప్పుడు ప్రకటన వస్తుందా అని మీడియా వర్గాల వారు అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ఓవర్ నైట్ స్టార్‌డం.. ఈమె కొత్త నేషనల్ క్రష్




ఒకప్పుడు సినిమాలు హిట్ అయితే హీరోయిన్స్‌కి సోషల్ మీడియాలో పాపులారిటీ దక్కేది. కానీ ఇప్పుడు సోషల్ మీడియాలో పాపులారిటీ దక్కించుకున్న తర్వాత హీరోయిన్స్ అవుతున్నారు. సినిమాలు హిట్ అయ్యి ఓవర్ నైట్‌లో స్టార్స్ అయిన హీరోలు, హీరోయిన్స్ చాలా తక్కువ మంది ఈమధ్య కనిపిస్తున్నారు. హీరోలు, హీరోయిన్స్ స్టార్‌డం దక్కించుకోవడంకు చాలా కష్టపడాల్సి వస్తుంది. కానీ తాజాగా అహాన్ పాండే, అనీత్ పడా లు ఓవర్ నైట్‌లో స్టార్‌డం దక్కించుకున్నారు. వీరు నటించిన 'సయ్యారా' సినిమా గత శుక్రవారం విడుదల అయింది. ఒక్క శుక్రవారం వీరి జాతకాన్ని మార్చేసింది. మొన్న శుక్రవారం నుంచి వీరి గురించి జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది. చుంకీ పాండే ఫ్యామిలీ హీరో అయిన అహాన్ పాండే నటుడిగా భలే ఎంట్రీ దక్కించుకున్నాడు. ఇకపై అతడు బాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ లవ్ ఫిల్మ్స్ యంగ్ హీరో కావడం ఖాయం. లవ్ సినిమాలు అంటే ఇక మీదట అహాన్ పాండే గుర్తుకు రావాల్సిందే. సినిమాలో అతడి లుక్‌తో పాటు, నటన కూడా బాగుంది. అందుకే అతడు ఓవర్ నైట్ స్టార్ అయ్యాడు. ఇక హీరోయిన్ అనీత్ పడా సైతం ఓవర్ నైట్ స్టార్ అయింది. ప్రస్తుతం హిందీ ప్రేక్షకులు మాత్రమే కాకుండా అన్ని భాషల సినీ ప్రేక్షకులు, ఫిల్మ్ మేకర్స్ అనీత్ గురించి మాట్లాడుకుంటున్నారు. దాంతో ఈమె ఓవర్ నైట్‌లో స్టార్‌డం దక్కించుకోవడం మాత్రమే కాకుండా కొత్త నేషనల్ క్రష్‌గానూ మారింది. 22 ఏళ్ల అనీత్ పడ్డా ఇండస్ట్రీలో సయ్యారా సినిమాతో అడుగు పెట్టిందని చాలా మంది అనుకుంటున్నారు. కానీ సయ్యారా కంటే ముందు అనీత్ పడ్డా సలాం వెంకీ సినిమాలో నటించింది. ఆ సినిమాలో పెద్దగా ఆకట్టుకోలేక పోయింది. అంతే కాకుండా బిగ్ గర్ల్స్ డోంట్ క్రై అనే వెబ్ సిరీస్‌లో నటించింది. అది కూడా అనీత్ కి నటిగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. దాంతో ఆఫర్లు పెద్దగా రాలేదు. లక్కీగా వచ్చిన సయ్యారా సినిమాలో ఆమె తనను తాను నిరూపించుకుంది. వచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకున్న అనీత్ పడ్డా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా నిలదొక్కుకున్నట్లే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సయ్యారా సినిమా ప్రస్తుతం బాలీవుడ్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ వసూళ్లను రాబడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ! సయ్యారా విడుదలకు ముందు నుంచే పాజిటివ్ బజ్ ను క్రియేట్ చేసింది. ఈమధ్య కాలంలో ఏ కొత్త హీరో హీరోయిన్ సినిమాలు దక్కించుకోని భారీ ఓపెనింగ్స్‌ను దక్కించుకుంది. అంతే కాకుండా విడుదల తర్వాత వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్‌తో మొదటి రోజు ఏకంగా 20 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు సమాచారం అందుతోంది. ఇప్పటికే సినిమా రూ.50 కోట్ల వసూళ్లు పూర్తి చేసింది. వీకెండ్ పూర్తి అయ్యేప్పటికి ఈ వసూళ్ల నెంబర్ ఎంత వరకు చేరుతుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమాకు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ నేపథ్యంలో మొదటి వారం రోజుల్లో దాదాపుగా రూ.100 కోట్ల వసూళ్లు సాధించినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. దాంతో అనీత్ పడ్డా బాలీవుడ్‌లోనే కాకుండా ఇతర భాషల సినిమాల్లోనూ వరుస ఆఫర్లను సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. మరి అనీత్ పడ్డా ఈ క్రేజ్‌ను, స్టార్‌డంను ఎలా కాపాడుకుంటూ సినిమాలు చేస్తుందో చూడాలి.



## కబీర్ సింగ్ ను గుర్తుచేస్తున్న సైయారా

బాలీవుడ్ రొమాంటిక్ డ్రామా 'సైయారా' బాక్సాఫీస్ వద్ద భారీ విజయం వైపునకు దూసుకెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. జూలై 18న రిలీజైన ఈ సినిమా, ఓపెనింగ్ రోజు పెద్దగా వసూళ్లు సాధించలేదు. అయితే మౌత్ టాక్ వల్ల వీకెండ్ అయిన శనివారం పుంజుకుంది. రెండో రోజు ఆక్యుపెన్సీ పెరిగింది. దీంతో మల్టీప్లెక్స్ లు ఫుల్ అవుకున్నాయి.తొలి రోజుతో పోలిస్తే, రెండో రోజు కలెక్షన్లు 15- 20 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. దీంతో శనివారం రోజే రూ.24 కోట్ల నెట్ వసూళ్లు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఓపెనింగ్ డే కు రెండో రోజుకు స్పందన పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ. దీంతో ఓవరాల్ గా సినిమాకు స్పందన పెరగడంతో థియేటర్ల సంఖ్య కూడా పెంచాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.బాలీవుడ్ తోపాటు నార్త్ లో యూపీ, బీహార్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాల్లో అయిత ఓపెనింగ్ రోజు కూడా డీసెంట్ కలెక్షన్లు వచ్చాయి. మరీ ముఖ్యంగా ఢిల్లీ, యూపీ సర్క్యూట్ లలో సైయారా కు విశేష ఆదరణ దక్కుతోంది. అక్కడ ఇది బ్లాక్ బస్టర్ సినిమాలు ఛావా, సికిందర్, హౌస్ ఫుల్ 3 చిత్రాలను దాటేసింది. దీంతో నార్త్ లో ఈ సినిమా నిలకడగా వసూళ్లు సాధిస్తుందని ట్రేడ్ వర్గాల అంచనా.అయితే ఇదంతా చూస్తుంటే గతంలో బాలీవుడ్ బ్లాక్ బస్టర్ కబీర్ సింగ్ ట్రెండ్ ను సైయారా ఫాలో అవుతున్నట్లు అనిపిస్తోంది. కబీర్ సింగ్ ఏ సర్టిఫికేట్ సినిమా కావడంతో కొన్ని పరిమితులతోనే రిలీజ్ అయ్యింది. ఆ తర్వాత హిట్ టాక్ తో మెల్లిగా పికప్ అయ్యింది. అలా కబీర్ సింగ్ భారీ విజయం దక్కించుకుంది.ఇప్పుడు సైయారా విషయంలోనూ ఇదే జరిగేలా కనిపిస్తుంది. ఓపెనింగ్ డే అంతంత మాత్రం ఉన్న కలెక్షన్లు, రెండో రోజు పెరిగాయి. ఇక మూడోరోజు ఆదివారం కావడంతో వసూళ్లు ఇంకా పెరిగే ఛాన్స్ ఉంది. పైగా కబీర్ సింగ్ ఏ సర్టిఫికెట్, కానీ సైయారా ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ను కూడా ఆకర్షిస్తుంది. ఒకవేళ బాక్సాఫీస్ వద్ద ఇదే జోరు కొనసాగితే సైయారా 2025లో బాలీవుడ్ లో సూపర్ హిట్ సినిమాల్లో ఒకటిగా నిలుస్తుందని ట్రేడ్ పండింతులు చెబుతున్న మాట!

## విడాకుల దిశగా స్టార్ కపుల్ అంటూ ప్రచారం



సోషల్ మీడియా- డిజిటల్ యుగంలో నిజం ఏదో అబద్ధం ఏదో కనిపెట్టడం కష్టంగా మారింది. సెలబ్రిటీలపై ఇష్టానుసారం కథనాలు వండి వారుస్తున్న మీడియాలు ఉన్నాయి. తప్పుడు కథనాలు సెలబ్రిటీల జీవితాల్లో కల్లోలానికి కారణమవుతున్న సందర్భాలున్నాయి. ఏది ఏమైనా కానీ ఇప్పుడు సైఫ్ అలీఖాన్ - కరీనా కపూర్ ఖాన్ జంటకు సంబంధించి పాకిస్తాన్ కి చెందిన ఒక యూట్యూబ్ చానెల్ వేసిన కథనం హాట్ టాపిగ్గా మారింది.సైఫ్‌పై కత్తిపోట్ల కేసు ఇంకా కోర్టులో ఉన్నా కానీ, దీని గురించి ఇప్పుడు మీడియాలో వాడి వేడిగా చర్చ ఏదీ సాగడం లేదు. అయినా ఇంత గ్యాప్ తర్వాత పాకిస్తానీ యూట్యూబ్ చానెల్ వేసిన కథనం వేడెక్కించింది. ఈ కథనం ప్రకారం.. సైఫ్ ఖాన్ తన ఇంటి పని మనిషితో ఎఫైర్ పెట్టుకున్నందున, కరీనా కపూర్ ఖాన్ అతడిపై తీవ్రంగా దాడి చేసిందని సదరు యూట్యూబ్ చానెల్ కథనం వండి వార్చింది. తొందర్లోనే ఈ ఇద్దరూ విడిపోతున్నారు. విడాకులకు దరఖాస్తు చేసారని కూడా అడ్వాన్స్ డ్ గా కథనం వేసారు.నిజానికి సైఫ్ - కరీనా కొంత కాలంగా కత్తిపోట్ల ఘటనను మర్చిపోయి హాయిగా ఉన్నారు. వారిపై అప్పట్లో వచ్చిన దారుణ మీడియా కథనాలను కూడా పెద్దగా పట్టించుకోకుండా ప్రశాంతంగా ఉన్నారు. పనిమనిషితో ఎఫైర్ కథనం అప్పట్లోనే సంచలనం కూడా అయినా దానిపై ఆ జంట స్పందించలేదు. అయినా ఇంతకాలం తర్వాత ఇలాంటి ఒక ఔట్‌డేటెడ్ కథనంతో పాకిస్తానీ యూట్యూబ్ చానెల్ క్లిక్ లు, లైక్ ల కోసం పాకులాడటం విచారకరం. సెలబ్రిటీ జీవితాలపై తప్పుడు కథనాలు అల్లి వైరల్ గా ఆదరణ పొందాలనుకోవడం హేయమైనది. అయితే ఇలాంటి తప్పుడు కథనాలను ప్రజలు నిజం అని భావిస్తే ఆధారాలు లేని కథనం వేసినందుకు, చట్టబద్ధంగా అన్నిటినీ మీడియా ఎదుర్కోవాల్సి ఉంటుంది. పూర్తి బాధ్యత వహించాల్సింది మీడియానే.

## తెలుగు నటి యూరప్‌లో రచ్చ రచ్చ

దక్ష నగర్కర్ పరిచయం అవసరం లేదు. టాలీవుడ్ లో -హుషారు- అనే చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తొలి ప్రయత్నం సక్సెసైంది. తనదైన అందం హుషారైన నటనతో యువతరంలో మంచి ఫాలోయింగ్ సంపాదించింది. అటుపై -జాంబీరెడ్డి- తో మరో పెద్ద సక్సెస్ ని ఖాతాలా వేసుకుంది. ఆ తర్వాత -బంగార్రాజు-లో స్పెషల్ అప్పీరియన్స్ తో ఆకట్టుకుంది. నాగచైతన్య-నాగార్జునలతో కలిసి ఓ పాటలో కనిపించింది.దక్ష ప్రస్తుతం తెలుగు పరిశ్రమ సహా ఇరుగు పొరుగునా బిజీ నటిగా మారుతోంది. ఇక సోషల్ మీడియాలో దక్ష స్పీడ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు టెంప్టింగ్ ఫోటోలతో ఇన్ స్టాని హీటెక్కించడం ఈ భామ ప్రత్యేకత. ఇంతకుముందు జిమ్, ఫిట్నెస్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేసిన దక్ష ఇటీవల గ్లామర్ ఎలివేషన్ కి సంబంధించిన ఫోటోషూట్లపైనా ఫోకస్ చేస్తోంది.దక్ష ప్రస్తుతం యూరప్ ట్రిప్‌లో ఫుల్‌గా చిల్ చేస్తోంది. బుడాపెస్ట్ నుంచి ఇంతకుముందే ఒక వీడియోని, కొన్ని ఫోటోలను కూడా దక్ష షేర్ చేసింది. ఈ హాలి బ్యూటీ పాక్షికంగా అందాలను హైలైట్ చేసే బ్లాక్ అండ్ బ్లాక్ లుక్ తో యువతరం హృదయాలను మరిగిస్తోంది. డార్క్ థీమ్డ్ ఫోటోషూట్ తో దక్ష అందం పదింతలైంది. యూరప్ లో దక్ష బోలెడంత రచ్చ చేయబోతోంది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది.



## కమ్ముల సర్ మరోసారి ఆ జోనర్ టచ్ చేస్తున్నాడా ?



శేఖర్ కమ్ముల సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇటీవల పాతిక సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. 2000 సంవత్సరంలో ఆయన దర్శకత్వంలో రూపొందిన 'డాలర్ డ్రీమ్స్' సినిమా వచ్చింది. ఈ పాతికేళ్ల సినీ కెరీర్‌లో కమ్ముల నుంచి వచ్చిన సినిమాలు కేవలం 11 మాత్రమే. రెండో సినిమాను చేయడానికి దాదాపుగా నాలుగు ఏళ్ల సమయం తీసుకున్న శేఖర్ కమ్ముల ఆ తర్వాత కాస్త స్పీడ్ పెంచాడు. ప్రతి సినిమాకు యావరేజ్‌గా రెండేళ్లకు మించి సమయం తీసుకుంటున్నాడు. కానీ ఆయన చివరి మూడు సినిమాలకు ఏకంగా మూడు ఏళ్ల గ్యాప్ తీసుకుని మరీ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. 2014లో అనామిక సినిమాతో శేఖర్ కమ్ముల ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే.అనామిక తర్వాత ఫిదా ను తీసుకు వచ్చేందుకు ఏకంగా మూడు ఏళ్లకు పైగానే సమయం తీసుకున్నాడు. 2017లో ఫిదా మూవీ వచ్చింది, ఫిదా సూపర్ హిట్ అయినప్పటికీ లవ్ స్టోరీని తీసుకు రావడానికి మళ్లీ మూడు ఏళ్ల సమయం పట్టింది. 2021లో నాగ చైతన్య, సాయి పల్లవిల లవ్ స్టోరీ వచ్చింది. ఆ సినిమా సైతం మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ వెంటనే ధనుష్‌తో సినిమాను అనౌన్స్ చేశాడు. కానీ మేకింగ్‌కు చాలా సమయం పట్టడంతో ఆలస్యం అయింది. లవ్ స్టోరీ వచ్చిన మూడు ఏళ్ల తర్వాత 'కుబేర' సినిమాతో శేఖర్ కమ్ముల వచ్చాడు. మొత్తంగా గత పదేళ్లలో ఆయన నుంచి వచ్చిన సినిమాలు కేవలం మూడు మాత్రమే.కుబేర సూపర్ హిట్ కావడంతో వెంటనే ఆయన నుంచి సినిమాను ప్రేక్షకులు, అభిమానులు ఆశిస్తున్నారు. కానీ ఆయన మాత్రం ఇప్పటి వరకు తదుపరి సినిమా గురించి లీడ్ ఇవ్వలేదు. అధికారికంగా ప్రకటన చేయలేదు, కానీ లవ్ స్టోరీతో ఆయన తదుపరి సినిమా రాబోతుందనే వార్తలు వస్తున్నాయి. శేఖర్ కమ్ముల ఏ స్టోరీతో వచ్చినా ఖచ్చితంగా బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం ఖాయం. కానీ ఆయన ప్రతి సినిమాకు మూడు ఏళ్ల సమయం తీసుకుంటున్న నేపథ్యంలో ఆయన తదుపరి సినిమాను చూడాలంటే 2028 వరకు వెయిట్ చేయాల్సి రావచ్చు అంటున్నారు. శేఖర్ కమ్ముల వెంటనే లవ్ స్టోరీ సినిమాను మొదలు పెట్టి వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలని ఫ్యాన్స్ రిక్వెస్ట్ చేస్తున్నారు.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.